# వాస్తవం డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

శుక్రవారం 17.04.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి (కె.ఆర్)



**జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం**

Red 914/2015


జర్నలిస్ట్ల సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్ట్ల హక్కుల కోసం....

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


# సరికొత్త అధ్యాయం



## వికసిత్ భారత్ లక్ష్యం మహిళలకు అధికారం ఇవ్వడమే

●దేశానికి సరికొత్త దిశను సూచించే ప్రయత్నం చేస్తున్నాం ●దేశంలోని సగం జనాభాకు అధికారం ఇవ్వడం అద్భుత ఘట్టం ●వికసిత్ భారత్ అంటే మౌలిక వసతుల కల్పనే కాదు.. మహిళలకు అధికారం ఇవ్వడం కూడా ●వికసిత్ భారత్‌లో మహిళల భాగస్వామ్యమే లక్ష్యం ●మహిళలకు అధికారమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు ●మహిళలకు నిర్ణయాధికారం ఇవ్వడమే మా లక్ష్యం ● ఇందులో ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేవు ●ఈ విషయంలో విపక్షాలను మహిళలు ఎప్పటికీ క్షమించరు ●ఈ రాజ్యాంగ సవరణ బిల్లు దేశ చరిత్రలోనే గొప్పది● ప్రధాని మోదీ

ఈ బిల్లును ఆమోదించడం ప్రస్తుత పార్లమెంట్‌కు ఓ కీలక సువర్ణావకాశమని ఈ సందర్భంగా మోదీ పేర్కొన్నారు. 'దేశానికి సరికొత్త దిశను సూచించే ప్రయత్నం చేస్తున్నాం. దేశంలోని సగం జనాభాకు అధికారం ఇవ్వడం అద్భుత ఘట్టం. వికసిత్ భారత్ అంటే మౌలిక వసతుల కల్పనే కాదు.. మహిళలకు అధికారం ఇవ్వడం కూడా. వికసిత్ భారత్‌లో మహిళల భాగస్వామ్యమే లక్ష్యం. మహిళలకు అధికారమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. మహిళలకు నిర్ణయాధికారం ఇవ్వడమే మా లక్ష్యం. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేవు. ఈ విషయంలో విపక్షాలను మహిళలు ఎప్పటికీ క్షమించరు' అని ప్రధాని చెప్పుకొచ్చారు.'పంచాయతీల్లో రిజర్వేషన్లకు అందరూ అంగీకరించారు. లోక్‌సభలో మాత్రం బిల్లును అడ్డుకుంటున్నారు. ఈ బిల్లుకు మద్దతిచ్చే రాజకీయ పార్టీలకే మనుగడ ఉంటుంది. 30 ఏళ్లలో ఇదే అంశం రుజువైంది. మహిళల్లో రాజకీయ చైతన్యం పెరిగింది. అత్యున్నత చట్టసభల్లోనూ భాగస్వామ్యం కోరుతున్నారు. చీపురు పనికాదు.. పార్లమెంట్‌లో సీట్లు అడుగుతున్నారు. ఇప్పుడు బిల్లును వ్యతిరేకించిన వారిని మహిళలే శిక్షిస్తారు' అని మోదీ పేర్కొన్నారు.

### అన్ని పార్టీలు మద్దతివ్వండి..

ప్రస్తుతానికి 33 శాతం రిజర్వేషన్లు అమలుచేయనివ్వండని.. ఆ తర్వాత ఓబీసీ, ఇతర వర్గాల కోటాపై ఆలోచిద్దామని పార్లమెంట్ వేదికగా మోదీ కోరారు. 'పార్లమెంట్‌పై నాకు నమ్మకం ఉంది. అత్యంత వెనుకబడిన వర్గానికి చెందిన నాకు ప్రధాని పదవి దక్కింది. తప్పకుండా ఓబీసీలకు న్యాయం చేస్తాం. మహిళా రిజర్వేషన్‌కు రాజకీయ రంగు పులమొద్దు. ఈ బిల్లు రాజకీయ పార్టీల కోసం కాదు.. మహిళల కోసమే. వారు తమ హక్కుల కోసం 30 ఏళ్లుగా పోరాడుతున్నారు. తమ శక్తి నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ బిల్లు వెనుక ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదు. ఈ విషయంలో రాజకీయం చేయొద్దు. రిజర్వేషన్లు మహిళల హక్కు. 2029లో రిజర్వేషన్లు అమలు చేయకపోతే మహిళలకు అన్యాయం జరిగినట్టవుతుంది. వికసిత్ భారత్ సాధనలో మహిళలదే కీలక పాత్ర. ఇప్పటికైనా మహిళా రిజర్వేషన్ ఆలస్యం కాకూడదు. దీనికి అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు.

### తప్పుడు ప్రచారం వద్దు..

'దేశమంతా ఒక్కటే.. ప్రాంతీయ భేదాలు ఉండకూడదు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని ప్రాంతాలూ సమానమే. ఉత్తర భారతం, దక్షిణ భారతం అనే తేడా మాకు లేదు. చిన్న రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదు. దేశాన్ని ముక్కలు చేసే అధికారం మనకు లేదు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై నాకు ఎలాంటి క్రెడిట్ అవసరం లేదు. అన్ని పార్టీలకు ధన్యవాదాలు తెలుపుతూ రేపు(శుక్రవారం) ప్రకటన చేస్తా. నా స్వార్థం కోసం బిల్లు అంటూ తప్పుడు ప్రచారం చేయవద్దు' అని మోదీ తన ప్రసంగంలో వివరించారు.

## మహిళా బిల్లు గట్టెక్కేనా?


10లో..


### అధికార ఎన్డీయే కూటమికి అనుకూలంగా లేని నంబర్లు

### రాజ్యాంగ సవరణకు బిల్లుకు 2/3 వంతుల మద్దతు కావాలి

ఎన్నో ఏండ్ల ఎదురుచూపుల అనంతరం పార్లమెంట్ గడప తొక్కిన మహిళా బిల్లుకు ఆమోదంపై సర్వత్రా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టేందుకే ఓటింగ్‌ను కోరిన సభ్యులు ఇక దానిని ఆమోదించేందుకు అంత సునాయాసంగా అంగీకరిస్తారా అన్న అనుమానాలు వస్తున్నాయి.

## ఏపీకి 38.. తెలంగాణకు 26

### తెలుగు రాష్ట్రాల్లో పెరగనున్న లోక్‌సభ స్థానాలు



**ఢిల్లీ:** లోక్‌సభలో మహిళల రిజర్వేషన్ బిల్లుతో పాటు డీలిమిటేషన్ అంశంపై తీవ్ర చర్చ జరుగుతున్న వేళ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందనే ప్రచారం తప్పని, డీలిమిటేషన్ వల్ల ఆ రాష్ట్రాలకు తగిన రీతిలో సీట్లు పెరుగుతాయని వివరించారు. డీలిమిటేషన్‌పై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయమూ జరగదని అమిత్ షా స్పష్టం చేశారు.డీలిమిటేషన్ తర్వాత ఏపీలో ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాలు 25 నుంచి 38కి పెరుగుతాయని అమిత్ షా వెల్లడించారు . అలాగే తెలంగాణలో లోక్‌సభ సీట్లు 17 నుంచి 26కి పెరుగుతాయన్నారు. ఇక, తమిళనాడులో 39 నుంచి 59కి, కర్ణాటకలో 28 నుంచి 42కి, కేరళలో 20 నుంచి 30కి సీట్లు పెరుగుతాయన్నారు. మొత్తంగా 50 శాతం సీట్లు పెరుగుతాయన్నారు. దక్షిణాది జనాభా శాతం కంటే సీట్లు ఎక్కువగా పెరుగుతాయని అమిత్ షా చెప్పారు. విపక్షాలు అబద్ధాలు చెబుతూ ప్రజలను అనవసరంగా ఆందోళనకు గురి చేస్తున్నాయన్నారు. అన్ని ప్రాంతాలకూ సమాన న్యాయం జరుగుతుందని తేల్చి చెప్పారు. ప్రస్తుతం 543 ఉన్న లోక్‌సభ సీట్లను డీలిమిటేషన్ తర్వాత దాదాపు 50% పెంచి 850 వరకు తీసుకెళ్లే ప్రణాళిక ఉందని కేంద్రం తెలిపింది.

## 131వ రాజ్యాంగ సవరణ బిల్లుకు మద్దతుగా మెజార్టీ సభ్యుల ఓటు

గురువారంలోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టాలా వద్దా అనే అంశంపై కీలక ఓటింగ్ జరిగింది. ఈ ఓటింగ్‌లో బిల్లును ప్రవేశపెట్టేందుకు మెజార్టీ సభ్యులు మద్దతు తెలిపారు. మొత్తం 333 ఓట్లు పోలవగా, వాటిలో 207 మంది సభ్యులు అనుకూలంగా ఓటు వేయగా, 126 మంది సభ్యులు వ్యతిరేకంగా ఓటు వేశారు.ఈ ఓటింగ్ ఫలితంతో 131వ రాజ్యాంగ సవరణ బిల్లును సభలో ప్రవేశపెట్టేందుకు మార్గం సుగమమైంది. అయితే ఈ బిల్లుపై విపక్ష పార్టీల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్ , డీఎంకే, ఎంఐఎం, ఆప్నా దళ్ సీపీఎం వంటి పార్టీల సభ్యులు బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేశారు. విపక్షాలు ఈ బిల్లుపై రాజ్యాంగపరమైన సందేహాలు వ్యక్తం చేస్తూ, దీని ప్రభావం ప్రజాప్రతినిధుల వ్యవస్థపై పడే అవకాశం ఉందని ఆరోపించాయి. మరోవైపు ప్రభుత్వం మాత్రం ఈ సవరణ బిల్లు పరిపాలనా, ఎన్నికల సంస్కరణలకు అవసరమని వాదించాయి. ఈ ఓటింగ్‌తో బిల్లును ముందుకు తీసుకెళ్లేందుకు తొలి దశ పూర్తయింది. ఇకపై సభలో దీనిపై మరింత విస్తృత చర్చ జరగనుంది.

## తెలంగాణపై ఎంపీ తేజస్వి సూర్య వివాదాస్పద వ్యాఖ్యలు..

**న్యూఢిల్లీ:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విభజించే ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ బ్రిటీషర్ల కన్నా నీచమైన రీతిలో వ్యవహరించినట్లు ఆరోపించారు. ఇండియా , పాకిస్థాన్‌ను విడగొట్టినట్లుగా ఆంధ్రా, తెలంగాణను విభజించారని ఎంపీ సూర్య ఆరోపించారు. లోక్‌సభలో ఇవాళ రాజ్యాంగ సవరణ బిల్లులు ప్రవేశపెట్టిన నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును దేశవిభజనతో పోల్చడం పట్ల తీవ్ర విమర్శలు వస్తున్నాయి.



# రహదారిని దున్నేశారు

**సామాన్యుడికి గజానికి ఇంత మరి ప్రైవేట్ సంస్థలకు కిలోమీటర్‌కు ఎంత ?**

**రహదారులు రాకపోకల కన్నా తవ్వుకోవడానికే ఎక్కువగా ఉపయోగపడుతున్నాయా?**

**గుంతలు ఉంటేనే వాహనాలు నెమ్మదిగా వెళ్లి ప్రమాదాలు జరగవని అధికారులు ఫిక్స్ అయ్యారా?**

**వాస్తవం : రాజేంద్రనగర్**

పంట కోతల తర్వాత పొలాలను దుక్కులు దున్నడం పరిపాటి. కానీ ఈ పరిపాటి, ఈ సిద్ధాంతం మన రహదారులకు ప్రతి సీజన్లో కూడా వర్తిస్తుందంటే అతిశయోక్తి కాదేమో. నిరంతరం తవ్వకాలకు గురయ్యేవి మన నగర రోడ్లు. అవి పెద్ద రహదారులైన గల్లీలలోని చిన్న రోడ్డైన ధ్వంసం అవడం ఖాయం. నిత్యం ఏదో ఒక రోడ్డును ఏదో ఒక విభాగం ఏదో ఒక పని కోసం తవ్వుతూ ఉండడం సర్వసాధారణం. మహానగరంగా మార్చాలని కలలు కంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోనే ఉన్న పురపాలక శాఖ వివిధ విభాగాల మధ్య కొరవడుతున్న సమన్వయం స్పష్టంగా కనిపిస్తుంది. రోడ్లను ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు తొవ్వుకుంటూ పోతే మహానగరంగా ఎలా ఎదుగుతుందనేది ప్రశ్న. కోట్ల రూపాయల ప్రజాధనంతో వేసిన రహదారులను ప్రైవేట్ సంస్థలు ధ్వంసం చేసినా అడిగే నాథుడు ఉండడు. సామాన్యుడు డ్రైనేజ్, వాటర్ లైన్ కోసం రోడ్డును తవ్వితే మీటరుకు లెక్క చొప్పున ప్రభుత్వానికి డబ్బులు కట్టాల్సి ఉంటుంది. అదే ప్రధాన రహదారిని ఫైబర్ కేబుల్స్ కొరకు ప్రైవేట్ సంస్థలు, కాంట్రాక్టర్లు కిలోమీటర్ల మేర ధ్వంసం చేసినా అధికారులకు కనిపించడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మరి వారి నుండి ఎంత వసూలు చేస్తున్నారనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ప్రజల దగ్గరకు వచ్చేసరికి ప్రోటో కాల్స్, నియమ నిబంధనలు వర్తిస్తాయి. అదే కాంట్రాక్టర్లు, ప్రైవేట్ సంస్థల యాజమాన్యాలు అధికారులకు చుట్టాల అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అత్తాపూర్ సర్కిల్ హైదర్గూడా పిల్లర్ నెంబర్ 123 నుండి వయా గోల్డెన్ ప్యాలెస్ హోటల్ నుండి కిషన్ బాగ్ వెళ్లే మార్గంలో ధ్వంసమైన రోడ్డు దృశ్యాలు కనిపిస్తాయి. పీవీ ఎక్స్ప్రెస్ వే కింద ఇంత పెద్ద రహదారిని ధ్వంసం చేసినా అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం దేనికి సంకేతం. రహదారులు వాహనదారుల రాకపోకల కన్నా ఎక్కువగా ధ్వంసం చేయడానికి, తొవ్వుకోవడానికి ఉపయోగపడుతున్నాయేమోనని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఫైబర్ విద్యుత్ కేబుల్స్ కోసం రోడ్డును ఆనుకొని 5-6 అడుగుల లోతులో గుంతలు తీస్తున్నారు. వాటిని పునరుద్ధరించకుండా యధాస్థితిలో మరమ్మతులు చేపట్టకపోవడంతో దుమ్ము, బురద, గుంతల మయంగా మారుతున్నాయి. కేబుల్స్ కోసం







తవ్విన రోడ్డును తూతూ మంత్రంగా మట్టితో పూడ్చి గాలికి వదిలేసారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ రహదారిని ధ్వంసం చేసి కొన్ని నెలలు గడుస్తున్నా అడిగే వారు లేరని వాపోతున్నారు.గుంతలు ఉంటేనే వాహనాలు నెమ్మదిగా వెళ్లి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని అధికారులు ముందు చూపుతో ఆలోచిస్తున్నారేమోనని మరికొందరి వాదన. రోడ్డుకు అనుకుని తవ్వకాలు చేపట్టి నెలల తరబడి పనులను పెండింగ్లో పెట్టి ఇబ్బందులను కలిగించడం ఏంటని ప్రజలు మండిపడుతున్నారు. గోతుల వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షల రూపాయల ప్రజాధనంతో వేసిన రోడ్లు అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో దెబ్బతింటున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇదే విషయమై అత్తాపూర్ సర్కిల్ జిహెచ్ఎంసి డిసిని ఫోన్లో వివరణ కోరగా స్పందించలేదు.

## బయ్యారంలో కాళేశ్వరం కాల్వ భూసేకరణపై గ్రామసభ

**వాస్తవం:కాటారం**

కాటారం మండలం బయ్యారం గ్రామంలో చిన్న కాళేశ్వరం కాలువ నిర్మాణం నేపథ్యంలో భూములు కోల్పోతున్న రైతులతో గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ ఇనుగాల లింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉప సర్పంచ్ జాగిరి శ్రీనివాస్ గౌడ్, డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహన్ గౌడ్, ఇరిగేషన్ ఏఈ, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, వార్డు సభ్యులు సాగే మహేష్, పసుల సురేందర్ తదితరులు పాల్గొన్నారు. భూసేకరణ విధానం, పరిహారం చెల్లింపులు, ప్రభుత్వ నిబంధనలపై అధికారులు రైతులకు వివరించారు. రైతులు తమ సమస్యలు, సందేహాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వాటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. గ్రామసభ శాంతియుతంగా కొనసాగింది.




## చలివేంద్రాన్ని ప్రారంభించిన నర్వ సర్పంచ్



**వాస్తవం : జైపూర్**

జైపూర్ మండలం నర్వ గ్రామ పంచాయతీలో నర్వ రోడ్డు దగ్గర సర్పంచ్ ఆగిడి స్రవంతి లింగన్న ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు.ప్రజలకి ఎలాంటి ఇబ్బంది ఉండకూడదు అని ఎండకు ఎటు వెళ్ళినా ప్రజలకి అందుబాటులో వాటర్ ఉండాలని ఈరోజు చలివేంద్రం ప్రారంభించామని దీనిని ప్రజలు వినియోగించుకోవాలని అలాగే గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఎల్లవేళలా గ్రామ ప్రజలకు సేవ చేయ డానికి సిద్ధంగా ఉన్నానన్నారు. అర్హులైన వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు పెన్షన్ ఇప్పిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామగిరి వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి రమాదేవి మరియు మండల అధికారులు ఇతర గ్రామ సర్పంచ్‌లు వార్డ్ సభ్యులు నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గంగారం అంగన్‌వాడీలో పోషణ పక్వాడ్

**వాస్తవం:కాటారం**

కాటారం మండలం గంగారం గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు, బాలింతలకు పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. తల్లి, శిశు ఆరోగ్యం పరిరక్షణలో సమతుల ఆహారం ఎంతో కీలకమని సిబ్బంది వివరించారు. గర్భధారణ సమయంలో సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి,శిశువు ఆరోగ్యంగా ఉండటంతో పాటు భవిష్యత్తులో వచ్చే అనారోగ్య సమస్యలను నివారించవచ్చని సూచించారు. అలాగే ఐరన్, ఫోలిక్ యాసిడ్ వంటి పోషకాలు అవసరమని వివరించారు.ఈకార్యక్రమంలో పాఠశాల



ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, పిల్లలు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనం కమిటీ ఏర్పాటు

**వాస్తవం: గోదావరిఖని ఆర్సీ**



హిందూ జన జాగృతి సమితి ఆధ్వర్యంలో ఆదివారం కాకతీయ మండలంలోని గౌతమ్ నగర్ బస్తీలోని హనుమాన్ ఆలయంలో హిందూ సమ్మేళనం కార్యక్రమానికి సంబంధించి ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రముఖులు ప్రశాంత్ జీ, మధుకర్ జీ , జనార్ధన్ జీ ముఖ్య అతిథులుగా హాజర య్యారు. వారి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం నిర్వహణ కోసం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాబోయే ఏప్రిల్ 21 వ తేదీ సాయంత్రం గౌతమినగర్ సాయిబాబా ఆలయం పక్కన 4 గం.ట లకు ఈ హిందూ సమ్మేళనం కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించాలనే నిర్ణయం తీసుకున్నారు. కమిటీ అధ్యక్షు డిగా కొమరెవెల్లి సుధాకర్‌ను ఎన్ను కోగా, ప్రధాన కార్యదర్శిగా ముప్పు భాస్కర్, కోశాధికారిగా ఎం.వెంకటి, ఉపాధ్యక్ష్యులుగా జిమ్మిడి రాజ్ కుమార్,పూలూరి మహేందర్, ఇదు నూరి మల్లేష్ పొన్నం రజిత, రాజ్ కుమార్, ఉపులేటి శ్రీనివాస్, అజయ్, చెమిలీ రాజ్‌కుమార్ తదితరులను నియ మించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రధాన వక్త తూర్పాటి చంద్రశేఖర్, హృషికేశ దాస్,ఇస్కాన్ ప్రచారకులు మహిళ సమన్వయ కార్యకర్త సూర్య దేవర జ్యోతి వియేచేనున్నారు.

ఈ సందర్భంగా అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ, హిందూ సమ్మేళనం ద్వారా హిందూ సమాజంలో ఐక్యత, సంస్కృతి పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. గౌతంనగర్, కాజిపల్లి, మాతంగికాలనీ,శాంతినగర్,ప్రగతినగర, హనుమానగర్,చైతినపుర,ఎక్సర్వీస్ కాలనీ హిందూ బంధువులు, ఆలయ కమిటీ సభ్యులు ప్రతియొక్క హిందూవులు పాల్గొనాలని తెలియచేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హనుమాన్ ఆలయం అధ్యక్షులు కొమెరెవెల్లి లింగమూర్తు గారు,సోమారపు లావణ్య ,హరిసింగ్ పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై పశువుల సంచారం



**వాస్తవం:కాటారం**

కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్దుగా వెళ్లే జాతీయ రహదారిపై రాత్రివేళల్లో పశువులు స్వేచ్ఛగా సంచరిస్తున్నాయని స్థానికులు తెలిపారు. రహదారిపై అకస్మాత్తుగా కనిపించే ఈ పశువులు వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తూ ప్రమాదాలకు దారితీసే పరిస్థితులు ఏర్పడుతున్నాయని వారు పేర్కొన్నారు. ప్రతిరోజూ ఈ మార్గంలో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు, కార్లు, ఇతర వాహనాల డ్రైవర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. వాహనాలకు పశువులు అడ్డుగా రావడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రస్తుతం పరిస్థితులు కొనసాగితే ఎప్పుడైనా ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు స్పందించి రహదారిపై తిరుగుతున్న పశువులను నియంత్రించడంతో పాటు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# మా ప్రాణం తీసే సెల్ టవర్లు మాకొద్దు



**రేడియేషన్‌తో బడి పిల్లల్ని చంపే కుట్ర**

**ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కళ్ళు కట్టి, -పొల్యూషన్ డిపార్ట్మెంట్ను పక్క దారి పట్టిస్తారా?**

**నిరసనలు వెల్లువెత్తుతున్నా నిర్మాణం ఆగట్లేదు ఎందుకు..?**

**ప్రజల ప్రాణాల కంటే.. కమీషన్ల కక్కృతికే ప్రాధాన్యతనా?**

**(మోకనపల్లి బద్రి)**

**వాస్తవం : మందమర్రి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని మార్కెట్ ఏరియాలో గల సింగరేణి పాఠశాల ప్రాంగణంలో.. 10 నుండి 20 సంవత్సరాల వయసు గల మహా వృక్షాలను నిర్దాక్షిణ్యంగా.. గుట్టు చప్పుడు కాకుండా నరికి ,చెట్లకు సంబంధించిన చిన్న (ఆనవాలు )కట్టే పుల్ల గూడా .. కనబడకుండా మాయం చేసి ,ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కండ్లు కట్టి, పొల్యూషన్ డిపార్ట్మెంట్ ను పక్కదారి పట్టించి ,నేడు సింగరేణి ఏరియా ఉన్నతాధికారుల ప్రోత్బలంతో పసి పిల్లలు చదివే పాఠశాల ప్రాంగణంలో నూతన సెల్ టవర్ నిర్మాణం చేపట్టారు . ఈ సెల్ టవర్ నిర్మాణం వల్ల అత్య ధిక రేడియేషన్ తో విద్యార్థుల బాల్యం సెల్ టవర్కు బలి చేస్తున్నారంటూ.. పట్టణంలోని పలు కులసంఘాల నాయకులు, మేధావులు, విద్యావేత్తలు అనునిత్యం సింగరేణి మైదానానికి జాకింగ్ కోసం వచ్చే వృద్ధులు, మహిళలు, పట్టణవాసులు సెల్ టవర్ నిర్మాణాన్ని అడ్డుకుంటున్నా.. సింగరేణి అధికారులు మాత్రం కేవలం కమీషన్ల కక్కృతితో పసి పిల్లలు, ప్రజల ప్రాణాలు ఏమైనా పర్వా లేదంటూ మొండిగా ముందుకెళుతున్నారు. సింగరేణిలో అనునిత్యం బొగ్గు ఉత్పత్తిని పెంచే ఆలోచనలతో.. ఎస్ డి ఎల్ మిషన్ల లాగా.. ముందుకు సాగే అధికారులు, సెల్లు టవర్ల నిర్మాణం మీద మనసు పెట్టారెందుకో ఎవరికి అర్థం కాని పరిస్థితి దాపురించిందంటున్నారు,పట్టణంలో దాదాపు ఇప్పటికే సింగరేణి క్వార్టర్ల మధ్యలో దాదాపు పది సెల్ టవర్లు నిర్మించారు. ఇది ఒక విధంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమే..అయినా..ఆగకుండా ప్రస్తుతం పట్టణ నడిబొడ్డున 650 మంది విద్యార్థులు విద్యను అభ్యసించే పాఠశాలతో పాటు, అనునిత్యం సింగరేణి మైదానానికి వచ్చే వందలాదిమంది క్రీడాకారుల ప్రాణాలకు కీడు తలపెట్టే ప్రయత్నానికి ఒడికట్టారంటున్నారు పట్టణ సబండ వర్గాల ప్రజలు. ఇప్పటికే.. చిత్రవిచిత్రమైన రోగాలతో ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా అవస్థలు పడుతున్న మానవాళికి ..సేద తీరడానికి ఏర్పాటు చేసిన క్రీడా మైదానాన్ని, నేడు రోగాల రొంపిగా మార్చబోతున్నారంటూ పట్టణ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే






పట్టణంలో ఈ సెల్ టవర్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి రోజుకో.. తీరున నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. నిర్మాణం ఆపనట్లయితే పట్టణ ప్రజలందరూ పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి సింగరేణి ఉన్నతాధికారులు అదేవిధంగా ఎస్టేట్ అధికారులు చేస్తున్న పనితీరును నిలదీసే రోజులు దగ్గరలో ఉన్నాయంటూ.. పట్టణ మాదిగ దండోరా నాయకులు కొలుగూరి విజయ్ తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఇప్పటికే. . ఈ నిర్మాణాన్ని అడ్డు కోవాలంటూ చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామికి వినతి పత్రం సమర్పిం చారు. ఇంతటితో ఆగకుండా.. పట్టణ ఎమ్మార్వోకి ,సింగరేణి జిఎంకి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో.. పట్టణానికి చెందిన వందలాది మంది సభ్యులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక విజయవంతం



**వాస్తవం : కాటారం**

కాటారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. మండల స్థాయిలో జరిగిన ఈ సమావేశానికి ఏఎంసీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంపీఓ వీరస్వామి, మండల ప్రత్యేక అధికారి తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామస్తులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ...పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు.

# అక్రిడిటేషన్ రాయితీ కోసమే..
# 'అది లేకున్నా జర్నలిస్టే'

● జెఎస్ఎస్ నేత సిలువేరు శ్రీనివాస్
● కార్డు ఉంటేనే పాత్రికేయుడు అనే ప్రచారం సరికాదు
● జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం (జెఎస్ఎస్) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి
● జనోదయ వరంగల్ జిల్లా ప్రతినిధి సిలువేరు శ్రీనివాస్




**వాస్తవం : వరంగల్ ప్రతినిధి:**

జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే అక్రిడిటేషన్ అనేది కేవలం రైల్వే, బస్ పాస్, హెల్త్ కార్డ్ లాంటి రాయితీల కోసమేనని, అది ఉంటేనే నిజమైన జర్నలిస్ట్ అని ప్రచారం చేయడం అవగాహనా రాహిత్యమేనని జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం (జెఎస్ఎస్) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, జనోదయ వరంగల్ జిల్లా ప్రతినిధి సిలువేరు శ్రీనివాస్ స్పష్టం చేశారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. ఇటీవల సోషల్ మీడియాలో, కొన్ని వాట్సాప్ గ్రూపుల్లో జరుగుతున్న చర్చపై స్పందించారు. "ప్రభుత్వ సమాచార పౌర సంబంధాల శాఖ ఇచ్చే అక్రిడిటేషన్ కార్డు కేవలం ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రవేశం, ప్రయాణ రాయితీలు, వైద్య సౌకర్యాల కోసం ఇచ్చే గుర్తింపు మాత్రమే, అది జర్నలిస్టుకు కొలమానం కాదు" అని శ్రీనివాస్ తెలిపారు.

**పల్లె విలేకరే నిజమైన జర్నలిస్ట్:** "గ్రామీణ స్థాయిలో, మండల స్థాయిలో చిన్న పత్రికల్లో పనిచేసే వందలాది మంది విలేకరులకు అక్రిడిటేషన్ ఉండదు. మరి వాళ్లను జర్నలిస్టులు కాదనగలమా? పల్లెలో తాగునీటి సమస్యను, రోడ్లపై గుంతను, రైతు కష్టాన్ని వెలుగులోకి తెచ్చేది వారే, కలంతో ప్రజల పక్షాన నిలబడే



నిజాయితీనే అసలైన అర్హత" అని ఆయన పేర్కొన్నారు. కొంతమంది కొత్తగా వచ్చినవారు అక్రిడిటేషన్‌ను ఒక హోదాగా భావించి సీనియర్లను, గ్రామీణ విలేకరులను చిన్నచూపు చూడటం సరికాదని సిలువేరు శ్రీనివాస్ అన్నారు. వృత్తి ధర్మాన్ని నిజాయితీగా నిర్వర్తించడం, సమాజం పట్ల బాధ్యతతో మెలగడమే జర్నలిస్టుకు అసలైన కొలమానం, కార్డు కాదని ఆయన ఉద్ఘాటించారు.

**మోసాలపై హెచ్చరిక:** కొంతమంది అక్రిడిటేషన్ ఇప్పిస్తామని చెప్పి 20 వేల నుండి 60-70 వేల రూపాయల వరకు డిమాండ్ చేస్తున్నట్టు వింటున్నామని, ఇలాంటి మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని శ్రీనివాస్ హెచ్చరించారు.

జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉండి వృత్తి గౌరవాన్ని కాపాడుకోవాలని, అక్రిడిటేషన్ ఉన్నా లేకున్నా ప్రతి ఒక్కరూ జర్నలిస్టేనని జెఎస్ఎస్ నేత సిలువేరు శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

హిందువుల ఐక్యత.. జాతీయ సమైక్యత లక్ష్యంగా

# హిందూ ధర్మ సమ్మేళనం

-ఈ నెల 18న కాశిబుగ్గలో సమ్మేళనం

-బ్రహ్మశ్రీ జ్ఞాన చైతన్యానంద స్వామీజీ ముఖ్య అతిథి



**వాస్తవం :వరంగల్ ప్రతినిధి**

హిందువుల ఐక్యత, జాతీయ సమైక్యత లక్ష్యంగా హిందూ ధర్మ సమ్మేళనాన్ని ఈ నెల 18వ తేదీ శనివారం సాయంత్రం 5:30 గంటలకు కాశిబుగ్గలోని శ్రీ కాశీ విశ్వేశ్వర రంగనాథ స్వామి దేవాలయం ముందు నిర్వహిస్తున్నట్లు హిందూ ధర్మ సమ్మేళన సమితి తెలిపింది.నేటి కాలమాన పరిస్థితుల్లో ఎదురవుతున్న అనేక సవాళ్లను ఎదుర్కొనేందుకు హిందువుల ఐక్యత అవసరమని, హిందూ సమాజాన్ని సమైక్యపరిచి మన దేశాన్ని తిరిగి విశ్వగురువుగా నిలపాలనే లక్ష్యంతో ఈ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.ముఖ్య అతిథి బ్రహ్మశ్రీ జ్ఞాన చైతన్యానంద స్వామీజీ, శ్రీ జగద్గురు గీతా ఆశ్రమం.ముఖ్య వక్త కశింశెట్టి కరుణా సాగర్, సీనియర్ న్యాయవాది, తెలంగాణ హైకోర్టు.మహిళా వక్త నీలం నిర్మల, మాతృశక్తి సంయోజిక, మెహరాలి, ఢిల్లీ.హిందూ ధర్మ సమ్మేళన సమితి - తిలక్ బస్తీ, కాశిబుగ్గ, వరంగల్ గౌరవ అధ్యక్షులు గోనె జగదీశ్వర్, అధ్యక్షులు కాంచనపల్లి కృష్ణాకర్ రాజు, ఉపాధ్యక్షులు రాంపెల్లి బాలరాజు, గుర్రం ప్రభాకర్, సిరుమల్ల తిలక్, రడం వీరేష్ బాబులు ప్రధాన కార్యదర్శి ములుకుంట్ల విష్ణు,కోశాధికారి మండల చంద్రశేఖర్ పాల్గొంటారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, సామూహిక భారతమాత హారతి, అన్న ప్రసాద వితరణ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సమ్మేళనంలో అందరూ కుటుంబ సమేతంగా పాల్గొనాలని సాదరంగా ఆహ్వానించారు.

# వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

● జెఎస్ఎస్ పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ కన్నూరి రాజు
● జెఎస్ఎస్ పెద్దపల్లి జిల్లా కమిటీ నియామకం
● ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా బందెల రాజశేఖర్
● త్వరలో విస్తరించే జాతీయ,రాష్ట్ర కమిటీల్లోకి జిల్లాకు తగు ప్రాతినిధ్యం కల్పిస్తాం
● త్వరలోనే జెఎస్ఎస్ జిల్లా ప్రథమ మహాసభ నిర్వహణ
● జెఎస్ఎస్ నాయకత్వ ప్రకటన



**వాస్తవం : ఉమ్మడి కరీంనగర్**

వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ కన్నూరి రాజు పేర్కొన్నారు.గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గారెడ్న్‌లో జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, డాక్టర్ కానుగంటి రాజు సూచనలతో జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం( జెఎస్ఎస్. రిజిస్టర్ నెంబర్ 914/2015) ఎన్నికలు పెద్దపెల్లి జిల్లా కన్నూరి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికలు పూర్తి పారదర్శకంగా జరిగాయి. ఈ సందర్భంగాపెద్దపల్లి జిల్లా కమిటి సభ్యుల సమక్షంలో కమిటీ వేశారు. ఇందులో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా బందెల రాజ్ కుమార్ (తెలుగు ప్రభ జిల్లా ప్రతినిధి)ను నియమించారు.

**కమిటీ వివరాలు..** పెద్దపల్లి జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులుగా మంద భాస్కర్, జిల్లా అధ్యక్షులుగా వెన్నంపల్లి శ్రీనివాస్,జనరల్ సెక్రటరీగా ఓడ్నాల తిరుపతి, ఉపాధ్యక్షులు రావుల రాజ్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మంథని రఘువీర ప్రసాద్, కోశాధికారి భీమనపల్లి ఓమేష్, ప్రచార కార్యదర్శి చిగూరు అనిల్, సహాయ కార్యదర్శి ఎస్కె షకీల్ తో పాటు మరి కొంత మందిని జిల్లా కార్యవర్గంలోకి తీసుకున్నామని రాజు తెలిపారు. త్వరలోనే పూర్తి స్థాయి జిల్లా కమిటీని నియమిస్తామన్నారు.పెద్దపల్లి జిల్లా నుంచి మరికొంతమంది సభ్యులకు రాష్ట్రస్థాయి,జాతీయ స్థాయిలో తగు ప్రాతినిధ్యం కల్పిస్తామని ఈ సందర్భంగా జెఎస్ఎస్ జాతీయ నాయకత్వం ప్రకటించింది. అనంతరం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ... నాపై నమ్మకముంచి నన్ను జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకునందుకు గాను కమిటీ వారికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.జర్నలిస్ట్‌ల సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో మహిళా సభ్యురాలు ఓడ్నాల లత,మాజి జాతీయ కార్యదర్శి సబ్బితం లక్ష్మణ్,కంది కృష్ణారెడ్డి,మాజీ ప్రధాన కార్యదర్శి కన్నూరి జేష్ కుమార్,చంద్రగిరి శివ,బచ్చెలి నర్సమ్మ,బొంకూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

**లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి**
**చెక్కులు అందజేసిన నాయకులు**
**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు**

**వాస్తవం : గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం శ్రీగాథ గ్రామానికి మం జూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ శ్రేణులతో కలిపి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు లబ్ధిదారులకు గురువారం రోజున ఇంటింటికి వెళ్లి అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల లబ్ధిదారులలో కల్వకుంట్ల నర్సింగరావుకు 60000/- రాజవ్వ కు 23,500/- గౌరనేని చంద్రకళకు ?7,000/- జి.రాజవ్వ కు 20,000/- వేల రూపాయలు మంజూరు అయ్యాయని పర్శ హన్మాండ్లు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ, సీఎం ఆర్ ఎఫ్ లబ్ధిదారులకు ఎంతోకొంత మేలు చేకూరుస్తుంది అన్నారు.సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల మంజూరుకి సహకరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డిలకు ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు ధన్యవాదాలు తెలిపారు. పది లక్షల రూపాయల వరకు ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్లలో ఆరోగ్యశ్రీ పథకము ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని దీన్ని అట్టడుగు ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని పర్శ హన్మాండ్లు ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు మహిళలకు ఉచిత బస్ సౌకర్యము, రేషన్ కార్డు లేని వారికి కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును ఈ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుందన్నారు. ఎంతో కాలం ఎదురుచూస్తున్న కొత్త పెన్షన్స్ కూడా ఈ ప్రభుత్వము లక్ష మందికి ఇచ్చేందుకు ఏర్పాటు చేస్తున్నదని ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బందేల రాజు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు వేముల శ్రీనివాస్ గౌడ్, తొండ్ల దేవేంద్ర నరసింహులు,సుద్దాల రాజమణి మల్లేశం,సీనియర్ నాయకులు బందెల ప్రదీప్,పర్శ శ్రీనివాస్,తొండ్ల స్వామి,గౌరీనేని శ్రావణరావు,గొట్టెముకుల బాలయ్య,గౌరీనేని నరసింగరావు,కత్తుల బాబు,బందెల నరేష్,కల్వకుంట్ల నర్సింగరావు,కల్వకుంట్ల హనుమంతరావు,వేముల రమేష్ గౌడ్,వేముల ప్రశాంత్ గౌడ్,కల్వకుంట్ల హనుమంతరావు, కల్వకుంట వెంకటరావు,భీనవేని శ్రీకాంత్ యాదవ్,గొట్టిముక్కుల భూమలింగం, పర్శ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## జైపూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీఓ ఆకస్మిక తనిఖీ

**వాస్తవం : జైపూర్**

మంచిర్యాల్ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) గురువారం జైపూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో జరుగుతున్న పరిపాలనా పనితీరును సమగ్రంగా పరిశీలించిన ఆయన, ప్రజలకు అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని హాజరు పట్టికలు, పెండింగ్ ఫైళ్ల స్థితి, దరఖాస్తుల పరిష్కార విధానాలను పరిశీలించారు. సిబ్బంది నిర్ణీత సమయంలో విధులకు హాజరుకావాలని, విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయానికి వస్తున్న నేపథ్యంలో, ఆలస్యం లేకుండా సేవలు అందించాలని సూచించారు. ప్రత్యేకంగా భూభారతి సంబంధిత పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే సాదా బైనామా దరఖాస్తులను ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా విచారణ చేసి, పారదర్శకంగా పరిష్కరించాలని తెలిపారు. ఏ ఒక్క దరఖాస్తు కూడా అనవసరంగా పెండింగ్‌లో ఉండకూడదని స్పష్టం చేశారు.అదనంగా, కార్యాలయంలో రికార్డుల నిర్వహణను క్రమబద్ధీకరించాలని, ప్రజల ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో ఎలాంటి లోపాలు లేకుండా అధికారులుబాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆర్డీఓ పేర్కొన్నారు.ఈ తనిఖీలో తహసీల్దార్ వనజ రెడ్డి డిటి సంతోష్ ఆ ర్ ఐ తిరుపతి సహా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ది సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్రపతికి లేఖ




**వాస్తవం : రాజేంద్రనగర్**

పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనపై అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ భారత రాష్ట్రపతికి సిటిజన్స్ కౌన్సిల్-సైబరాబాద్ సభ్యులు లేఖ రాశారు.ఈ సందర్భంగా కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణరావు మాట్లాడుతూ..రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 81, 82 ప్రకారం జనాభా ఆధారంగా లోక్ సభ స్థానాల పునర్విభజన చేయాల్సి ఉంటుందన్నారు. జనాభా ప్రమాణాల ఆధారంగా స్థానాల కేటాయింపు జరిగితే ఉత్తర భారత రాష్ట్రాలకు ఎక్కువ స్థానాలు పెరుగుతాయన్నారు. దీంతో అభివృద్ధిలో భాగంగా రాష్ట్రాల శక్తి సమతుల్యత దెబ్బతినే అవకాశం ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా దక్షిణ రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే ప్రమాదం ఉందని చెప్పారు. పునర్విభజన ప్రక్రియలో దక్షిణ భారత రాష్ట్రాలకు అన్యాయం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత స్థితిని యథావిధిగా కొనసాగిస్తూ పునర్విభజనను వాయిదా వేయాలని అన్నారు.జనాభాతో పాటు ఆర్థిక సామాజిక అభివృద్ధి ప్రమాణాలను పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు.ఫెడరల్ వ్యవస్థను కాపాడాలని ఏ రాష్ట్ర ప్రాతినిధ్యం తగ్గకుండా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీంతో పాటు పలు అంశాలను లేఖలో తెలుపుతూ భారత రాష్ట్రపతికి ప్రతినిధిత్వ పత్రం పంపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆరిఫ్ మహమ్మద్, సభ్యులు కుర్షిద్, మల్లికార్జున, షౌఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహణ



**వాస్తవం : తిరుమలగిరి**

తిరుమలగిరి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడీఓ బి లాజర్ అధ్యక్షతన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పలు అభివృద్ధి పనులకై మండల స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సూర్యాపేట జిల్లా పంచాయతీ అధికారి, నియోజకవర్గ స్థాయి ప్రత్యేక అధికారి యాదయ్య, మండల ప్రత్యేక అధికారి తుంగతుర్తి వ్యవసాయ డైరెక్టర్ ఎల్ రమేష్ ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈసందర్భంగా తాసిల్దారు భాశెట్టి హరిప్రసాద్ నో హెల్మెట్ నో ఎంట్రీ తీర్మానాన్ని సభా వేదికగా ప్రవేశపెట్టారు. అనంతరం మండల స్థాయి అధికారులు వివిధ ప్రభుత్వ శాఖలకు సంబందించిన పలు నివేదికలను ప్రవేశ పెట్టారు. ఈ సమావేశంలో తాటిపాముల సర్పంచ్ బి కిషన్ గ్రామ సమస్యలు తెలుపుతూ ఇందిరమ్మ ఇళ్ళు,కరెంటు సమస్యలు, త్రాగునీరు సమస్య ల గురించి, గ్రామంలో ప్రైవేట్ పాఠశాలల అడ్మిషన్ కోసం జరుగుతున్న ప్రచారాలను నివారించాలని కోరారు. గుండెపురి గ్రామ సర్పంచ్ కొమ్ము సోమన్న మాట్లాడుతూ కరెంట్ సమస్యలు గురించి తెలిపారు, కోక్య నాయక్ తండ సర్పంచ్ ప్రేమకుమార్, చింతలకుంట తండ సర్పంచ్ సి సి రోడ్స్ మరియు ఇందిరమ్మ ఇండ్ల పై వారి సమస్యను సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శాంతయ్య, వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రావు, ఆరోగ్య అధికారి డాక్టర్ వందన, హౌసింగ్ ఏ ఈ మౌనిక, మిషన్ భగీరథ డి ఈ జాన్ ఫ్రైడ్, ఏ ఈ మహేష్, ఎలక్ట్రిసిటీ ఏఈ గిరిబాబు, ఏపీఎం లక్ష్మి, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్పర్సన్ ఎల్సోజు చామంతి, ఎస్సై జి వెంకట్ రెడ్డి అతిథులుగా పాల్గొన్నారు. మండలంలోని గ్రామ పంచాయతీల సర్పంచులు, వార్డు మెంబెర్స్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# శ్వాస మీద ధ్యాస...ధ్యానం

### పిరమిడ్‌లో ధ్యానం... అత్యంత శక్తిమయం
### జక్కని భూపతి, యోగా గురువు

వాస్తవం: వేములవాడ

పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ మూవ్ మెంట్ బాధ్యులు జక్కని భూపతి ఆధ్వర్యంలో యోగ పై అవగాహన కార్య క్రమం వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థుల కు నిర్వహించారు. ఈ సందర్భంగా జక్కని భూపతి మా ట్లాడుతూ..ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాసఅని,ధ్యానం హాయిగా సుఖాసనంలో కూర్చుని, చేతులు రెండు కలి పి,వ్రేళ్ళలో వ్రేళ్ళు పెట్టుకొని, కళ్ళు రెండు మూసుకొని సహజంగా జరుగుతున్న ఉఛ్వాస నిశ్వాసలను గమనిస్తూ ఉండాలని,ఏ మంత్రాన్ని జపించరాదని,ఏ దైవ రూపాన్ని ఊహించరాదని, మధ్య మధ్యలో వచ్చే ఆలోచనలను విడిచిపెట్టి మళ్లీ మళ్లీ శ్వాసనే గమనిస్తూ ఉంటే నెమ్మది నెమ్మదిగా 'ఆలోచనలు లేని స్థితి' కలుగుతుందని, ఇదే ధ్యానమని,ఈ ధ్యానం అన్న అభ్యాసాన్ని పిరమిడ్ క్రింద చేస్తే మరి మూడింతల శక్తి అధికంగా పొందవచ్చునని, ఈ ధ్యానం అన్నది ఏ వయస్సువారైనా,ఎప్పుడైనా, ఎక్క డైనా చేయవచ్చునని, ధ్యానం వలన ఏకాగ్రత, జ్ఞాపక శక్తి,సంకల్పశక్తి, ఆత్మజ్ఞానం,ఆత్మవిశ్వాసం, ఆత్మస్థై ర్యం,మానసిక స్థైర్యం,మానసిక ప్రశాంతత పొందవ చ్చునని,ధ్యానం ద్వారా నాడీ మండల శుద్ధి జరిగి సం పూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, షుగర్, అస్తమా, గుండె జబ్బుల వంటి ఎలాంటి రోగాలనైనా సత్వరంగా తగ్గిం చుకోవచ్చునని,ఆందోళన,భయం,దుఃఖం,నిరాశ, అజ్ఞా నం మూర్ఖత్వం, జీవితం పట్ల విరక్తి, మూఢనమ్మకాలు సంపూర్ణంగా తొలగిపోతాయని, పిరమిడ్ శక్తి అద్భుత శక్తి అని, పిరమిడ్ కట్టడం అద్భుత కట్టడం అని, పిర మిడ్ లో ధ్యానం అత్యంత శక్తిమయమని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో యోగా బాధ్యులు యాదాగౌడ్, మనో జ్ గౌడ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనా రాయణ,ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత,అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు లిక్కిడి మం జుల, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయికి సంక్షేమ పథకాలు చేరేలా అధికారులు కృషి చేయాలి

జైపూర్‌లో ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక మండల సభ ఘనంగా నిర్వహణ

వాస్తవం : జైపూర్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రా మ స్థాయికి పూర్తిస్థాయిలో చేరేలా ప్రతి శాఖ అధికారి సమన్వయంతో పనిచేయాలని మంచిర్యాల ఆర్డీవో శ్రీని వాస్ రావు సూచించారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణా ళిక కార్యక్రమంలో భాగంగా జైపూర్ మండల కేంద్రం లోని రైతు వేదికలో గురువారం మండల స్థాయి సమా వేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ము ఖ్య అతిథిగా హాజరైన ఆర్డీవో అధికారులకు పలు దిశా నిర్దేశాలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని అన్నారు. గ్రామ స్థాయిలో సమస్యలను ముందుగానే గుర్తించి, వాటిని వేగవంతం గా పరిష్కరించడం అధికారుల ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఆదాయ, భూ సంబంధిత అంశాలు, తాగునీరు, పారిశుధ్యం, ఆరోగ్యం, విద్య, గృహ నిర్మాణం వంటి కీలక రంగాల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు.ప్రజా పాలన కార్యక్రమం ద్వారా అందుతున్న వినతులను సకాలంలో పరిష్కరించ డం ద్వారా ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం పెంపొందు తుందని పేర్కొన్నారు. అధికారుల పనితీరు పారదర్శకం గా ఉండాలని, ప్రతి శాఖ తమకు కేటాయించిన లక్ష్యా లను సమయపాలనతో పూర్తి చేయాలని సూచించారు.



అభివృద్ధి కార్యక్రమాల అమలులో వేగం పెంచి, ఫలి తాలు స్పష్టంగా కనిపించేలా పని చేయాలని అన్నారు. సమావేశంలో ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ మండలంలోని వివిధ శాఖల ప్రగతి నివే దికలను సమీక్షించినట్లు తెలిపారు. గ్రామ పంచాయ తీల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం, మౌలిక వసతుల అభివృ ద్ధి, పర్యావరణ పరిరక్షణ చర్యలు, పల్లెప్రగతి కార్యక్ర మాల పురోగతిపై విస్తృతంగా చర్చించినట్లు చెప్పారు. పెండింగ్‌లో ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహ సిల్దార్ వనజా రెడ్డి, ఎంపీఓ శ్రీపతి బాపురావు, పీఆర్ ఏఈఈ బి. రాజ్‌కుమార్, రూరల్ వాటర్ సప్లై ఏఈ మహేందర్, మండల వ్యవసాయ అధికారి ఐ. శివ లీల, వైద్యాధికారి ముస్తఫా, మండల విద్యాధికారి బి. శ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్వైజర్ సరోజ, హౌసింగ్ ఏఈ కాంక్ష, ఏపీఓ బి. బాలయ్య, డీఆర్డీవో సీసీ ఎన్. రా జన్న తదితరులు, సర్పంచులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు నిర్ణయించేది చదువే

ఇంటర్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పెండ్యాల శ్రీనిధిని సన్మానించిన నాయకులు



వాస్తవం : మంథని

క్రమ శిక్షణతో కూడిన ఉన్నత చదువులు విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయిస్తాయని ప్రముఖ న్యాయవాది, మంథని బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి ర ఘోత్తం రెడ్డి అన్నారు. మంథని ప్రభుత్వ బాలికల జూ నియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూప్ చ దివి ఉత్తమ ప్రతిభ కనబరిచి 975 మార్కులు సాధిం చిన పెండ్యాల శ్రీనిధిని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జి ల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జీ,మంథని బా ర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కే రఘోత్తం రెడ్డి లు గురువారం శ్రీనిధి ఇంటికి వెళ్లి శాలువా తో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదివి శ్రీనిధి ఉన్నత మార్కులు సాధించడం గొప్ప విషయమన్నారు. గతంలో విద్య కొందరికే అనేది ఉండేదని, ఇప్పుడు మాత్రం అందరి కీ అందుబాటులో ఉందని,ప్రతి ఒక్కరూ మంచిగా చ దువుకొని రాణించాలన్నారు. శ్రీనిధి సాంకేతిక విద్యలో రాణించి సివిల్ సర్వెంట్ కావాలని దీవించారు.

## విశారదన్ అరెస్ట్ అప్రజాస్వామికం

ఖండించిన బీసీ,ఎస్సీ,ఎస్టీ,జేఏసీ,డిఎస్పి నాయకులు

వాస్తవం : హుస్నాబాద్

ఇండస్ట్రియల్ కారిడార్ కోసం ప్రభుత్వం అక్రమంగా ని రుపేద,సన్నకారు రైతుల నుండి బలవంతపు భూసేకర ణను అడ్డుకోవడానికి బీసీ,ఎస్సీ,ఎస్టీ,జేఏసీ,డిఎస్పి ఆధ్వ ర్యంలో న్యాయం కోసం భూ బాధితులతో కలిసి ధర్నా నిర్వహిస్తున్న డిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజును అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నట్లు ధర్మ సమాజ పార్టీ జిల్లా నాయకుడు బోయిని సదన్ మహ రాజ్ అన్నారు.హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావే శంలో మాట్లాడుతూ...ప్రజల తరపున న్యాయం కోసం పోరాటం చేసే నాయకులను అరెస్టు చేయడం ప్రభు త్వం యొక్క చేతగానితనమేనని అన్నారు. ప్రజా ప్రభు త్వం అని గొప్పలు చెప్పుకుంటు, ప్రజలను భూ దోపిడీ



చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేయడంపై మండిపడ్డా రు. కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమ అరెస్టులకు ప్రజా ఉద్య మకారులు భయపడరని, ప్రభుత్వానికి చేతనైతే భూ బా ధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ స మావేశంలో జేఏసీ, డిఎస్పి నాయకులు బిక్షు, ఎల్లన్న, ఆదిత్య, పరశురాములు, ఐలేష్ ,అరుణ్ కుమార్, ప్రవీ ణ్ తదితరులు పాల్గొన్నారు.




# ఆర్టిజన్ల పోరుకు సంఘీభావం



**కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల అధోగతి**

**తోకల శ్రీనివాస్ రెడ్డి**

వాస్తవం : రాజేంద్రనగర్

ఆర్టిజన్ల న్యాయ సమ్మతమైన హక్కుల పోరాటానికి సంఘీభావం తెలుపుతున్నామని వారికి న్యాయం జరిగే వరకూ బిజెపి అన్ని విధాలుగా అండగా ఉంటుందని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం శివరాంపల్లి ఏక్తా కాలనీ విద్యుత్ కార్యాలయం వద్ద గత తొమ్మిది రోజులుగా విద్యుత్ విభాగంలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి శ్రీనివాస్ రెడ్డి సంఘీభావం తెలుపుతూ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని ఆనాడు ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు.కానీ ఆర్టిజన్ క్లాస్ కార్మికులుగానే వారిని గుర్తించారన్నారు. అలా మోసపోయిన కార్మికుల హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం మరింత దిగజార్చి మోసం చేసిందని ఆరోపించారు. వాస్తవానికి ఎండనక వాననక, రాత్రి పగలు తేడా లేకుండా గ్రౌండ్ లెవెల్ లో పనిచేసే ఆర్టిజన్ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. వారు లక్షల్లో జీతాలు అడగడం లేదని న్యాయపరమైన హక్కుల కోసం పోరాడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలు అధోగతి పాలయ్యాయని పేర్కొన్నారు. మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చి ప్రజలను, ఆర్టిజన్ కార్మికులను ముప్పు తిప్పలు పెడుతూ ప్రభుత్వం మోసం చేస్తుందని దుయ్యబట్టారు. కార్మికుల న్యాయ సమ్మతమైన డిమాండ్లు నెరవేర్చే వరకు బిజెపి తరపున పోరాటం కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ జేఏసీ సభ్యులు కే.రాజు,ఎన్. స్వామి,చైర్మన్,కన్వీనర్,డివిజన్ బాడీ సభ్యులు కాజా పాషా, సీతారాం నాయక్,మహమ్మద్ జహంగీర్, రాములు, నాగేశ్వరరావు,వెంకటరమణ,జనార్దన్, బొమ్మరాజు,నరసింహ,మధుసూదన్ రెడ్డి,శంకర్ రెడ్డి, యాక్షన్ కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

# చందుర్తిలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక మండల సభ

**హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**వివిధ శాఖల స్టాళ్లు ఏర్పాటు**

**పలువురు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ**





వాస్తవం: చందుర్తి

చందుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద చందుర్తి మండల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక మండల సభ గురువారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని తెలంగాణ గీతంతో ప్రారంభించారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సందేశం వినిపించారు. అరైవ్..అలైవ్ కింద ప్రతిజ్ఞ చేశారు. రోడ్డు భద్రత నియమాలు వివరించారు. పలు అంగన్ వాడీ కేంద్రాలకు ఆక్వా గార్డ్ నీటి శుద్ధి యంత్రాలు పంపిణీ చేశారు. వ్యవసాయ శాఖ డ్రోన్, పలువురు లబ్ధిదారులకు మూడు నెలల సన్నబియ్యం పంపిణీ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల కింద 525 మందికి మంజూరు చేయగా, 98 మంది లబ్ధిదారుల ఇండ్లు పూర్తి అయ్యాయని, 427 ఇండ్లు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ల పథకం ద్వారా 6,688 కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని ఎంపీడీఓ రాధ వివరించారు. కొత్తగా 1,255 కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు అందించామని తెలిపారు. 3,535 మంది రైతులు రైతు రుణమాఫీ పథకం ద్వారా లబ్ధి పొందారని, 10,867 మంది రైతులు రైతు భరోసా పథకం ద్వారా లబ్ధి పొందారని ఎంపీడీఓ పేర్కొన్నారు. 7,064 కుటుంబాలు గృహ జ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ పొందుతున్నాయని, 10 మంది రైతులు సన్న బియ్యం వడ్లు పండించడం ద్వారా బోనస్ పొందారని వెల్లడించారు. 6,662 మంది చేయూత పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకము ద్వారా 401 స్వయం సహాయక సంఘాలు బ్యాంకు లింకేజీ ద్వారా లబ్ధి పొందాయని, 831 మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించామని తెలిపారు. 10,119 మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు, 1,072 మందికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా లబ్ధి పొందారని వెల్లడించారు.

**స్టాళ్ల పరిశీలన**

వ్యవసాయ, ఉద్యానవన శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి.. పథకాల ద్వారా లబ్ధిపొందిన వారి వివరాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అడిగి తెలుసుకున్నారు.ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి,జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, తహసీల్దార్ భూపతి, ఎంపీడీఓ ప్రదీప్ కుమార్, వ్యవసాయ అధికారి దుర్గారాజ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామకంఠం భూములను ఆక్రమించినా చర్యలు ఉండవా?

**ప్రభుత్వ భూమిలో ముగ్గు పోసిన పట్టించుకోని అధికారులు**



వాస్తవం :మాడుగుల

మండల పరిధిలోని ఇర్విన్ గ్రామపంచాయతీలో ప్రభుత్వ గ్రామకంఠం భూములు కబ్జాకు గురవుతున్నాయని పలువురు ఫిర్యాదు చేసిన పలుమార్లు వార్తాపత్రికలో ప్రచురించిన కానీ అధికారుల్లో స్పందన కరువైందని ఇర్విన్ గ్రామంలోని బ్రాహ్మణపల్లి రోడ్‌లో ఉన్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ పక్కన కొంత గ్రామ కంటానికి చెందిన ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించి ముగ్గుపోసి అక్రమ కట్టడానికి ప్రయత్నిస్తున్నారని పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోవడంలేదని కొందరు గ్రామానికి చెందిన ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా పై అధికారులు పట్టించుకోని ప్రభుత్వ భూమిని కాపాడకపోతే మండలంలోని ఎక్కడ ప్రభుత్వ భూములు ఉన్న కబ్జాలు గురవుతాయని కబ్జాకు గురవుతున్న గ్రామ కంఠం భూమిని గుర్తించి గ్రామపంచాయతీ హ్యాండ్ ఓవర్ చేసుకోవాలని ఇట్టి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకుపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ పెద్దమ్మ తల్లికి మరుబోనం



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండల కేంద్రంలోని కుల దైవమైన ముదిరాజు కులస్తులు శ్రీ పెద్దమ్మ దేవాలయంలో ఐదేళ్లకోసారి సిద్దోగం నిర్వహించడం ఆనవాయితీ. ఈ క్రమంలో గత శుక్రవారం శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ దేవతల పూజారుల ఆధ్వర్యంలో సంప్రదాయంగా శాస్త్రోక్తంగా నాగేల్లి, కళ్యాణం శ్రీ పెద్దమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం అనంతరం ముదిరాజు కులస్తుల ఆధ్వర్యంలో గురువారం శ్రీ పెద్దమ్మ తల్లికి మరుబోనం సమర్పించారు. ఆలయంలోనే బోనం వండి పూజించి నైవేద్యం సమర్పించారు. శ్రీ పెద్దమ్మ ఆశీస్సులతో వచ్చే ఐదేళ్ల కు పెద్ద ఎత్తున కళ్యాణం, జాతర మహోత్సవాన్ని నిర్వహిస్తామని సంఘ ప్రతినిధులు తెలిపారు.

**అభినందనలు తెలిపి సన్మానించిన**

## తెలంగాణ టిడిపి నాయకులు విజయశ్రీ



వాస్తవం : జూబ్లీహిల్స్

హైదరాబాద్ లోని బంజారాహిల్స్ తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు నూతనంగా జాతీయ పదవులు వచ్చిన నన్నూరి నర్సిరెడ్డి, బక్కిన నరసింహులు ని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి సన్మానించారు తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు చిట్టేనేని విజయశ్రీ, మల్లికార్జున నాయుడు.

# జాప్యం లేకుండా సిఎంపిఎఫ్ సేవలు

**కమిషనర్లు**

వాస్తవం : రామగిరి



జాప్యం లేకుండా కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ సేవలను ఉద్యోగులకు అందించేందుకు కృషి చేస్తున్నామని సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్లు ఎ.వై.భరత్ కుమార్, డా:కె.గోవర్ధన్ అన్నారు.గురువారం జి.ఎం కార్యాలయం నందు సంబంధిత అధికారులు,యూనియన్ నాయకులు, ఉద్యోగులతో ప్రయాస్,కోఆర్డినేషన్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ముందుగా కమిషనర్లు ఎన్ సి డబ్ల్యుఎ ఉద్యోగుల రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ 19 పిపిఒ ఆర్డర్స్ ను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్‌కు అందజేశారు.ఈ సందర్భంగా సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ ఎ.వై.భరత్ కుమార్ మాట్లాడుతూ కాగిత రహిత సేవలు అందించడమే లక్ష్యంగా సిఎంపిఎఫ్ లావాదేవీలు అన్ని సి-కేర్స్ పోర్టల్ ద్వారా మాత్రమే జరుగుతున్నాయన్నారు.ఉద్యోగులు ఎలాంటి మధ్యవర్తులు లేకుండా సిఎంపిఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చని తెలిపారు.పెండింగ్ లో ఉన్న సిఎంపిఎఫ్ క్లెయిమ్స్,రివైజ్డ్ పెన్షన్ తదితర అంశాలపై చర్చించారు,ఉద్యోగుల సందేహాలకు సమాధానం ఇచ్చారు.పెన్షన్ సీఎంపిఎఫ్ దరఖాస్తులు పెండింగ్ ఉండకుండా చర్యలు చేపట్టామన్నారు.జీరో పెండింగ్ స్థాయికి తీసుకువచ్చేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలని అన్నారు. తదుపరి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ మాట్లాడుతూ ఉద్యోగుల సీఎంపిఎఫ్ వివరాలను చూసే సిబ్బంది సీఎంపిఎఫ్ అధికారులతో సమన్వయంతో పనిచేయాలని,ఉద్యోగుల ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్ లేకుండా చూడాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు.అనంతరం రామగుండం రీజినల్ సిఎంపిఎఫ్ కమిషనర్ నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎ.వై.భరత్ కుమార్ మొదటి సారి ఆర్.జి.త్రీ, ఏ.పి.ఏ ఏరియా కు విచ్చేసిన సందర్భంగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్,ఇతర అధికారులు,సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఎస్వోటుజిఎం బండి సత్య నారాయణ,గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, బెల్లం శ్రీనివాస్,అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్,ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి వి.సునీల్ ప్రసాద్,సివిల్ ఇ.ఇ మనోజ్ కుమార్,డిప్యూటీ ఎఫ్.యం.శ్రీహర్ష, సిఎంపిఎఫ్ సిబ్బంది కామేశ్వర రావు,అనిత, మనోహర్,ప్రదీప్ రెడ్డి,తో పాటు వివిధ గనుల సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

---

### లక్ష్యాలను 100% సాధించడంలో

# సెర్ప్ సిబ్బంది కృషి చేయాలి

**బ్యాంక్ లింకేజీలో అగ్రస్థానం కొనసాగించాలి**

**స్త్రీనిధి రుణాల పంపిణీ, రికవరీలో జిల్లా ముందుండాలి**

**సెర్ప్ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి



గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సెర్ప్ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,గత ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ లింకేజీ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా సంఘాల కవరేజ్‌లో పెద్దపల్లి జిల్లా అగ్రస్థానంలో నిలిచినందుకు సిబ్బందిని అభినందించారు.ఇదే స్ఫూర్తితో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కూడా బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి రుణాల పంపిణీ, రికవరీలో జిల్లాను ముందంజలో ఉంచేలా అందరూ కృషి చేయాలని కోరారు.మహిళా సంఘాల సభ్యులకు ఫుడ్ ప్రాసెసింగ్ రుణాల గ్రౌండింగ్ ప్రక్రియను బ్యాంక్ మేనేజర్లతో సమన్వయం చేసుకుని వేగవంతం చేయాలని సూచించారు.ప్రతి మండలంలో రుణాల లక్ష్యాలను పూర్తిచేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.జిల్లాలో మహిళ శిక్షణల సంస్థ విహబ్ ఆధ్వర్యంలో మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.విహబ్ శిక్షణల కోసం నిర్ణీత షెడ్యూల్ ప్రకారం మహిళలను సమీకరించి శిక్షణలకు హాజరయ్యేలా సెర్ప్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. సిబ్బంది అందరూ సమన్వయంతో కృషి చేసి అన్ని అంశాలలో జిల్లాను అగ్రభాగంలో నిలపాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే.కాళిందిని,అదనపు డి.ఆర్.డి.ఓ.బి.రవీందర్, డిపిఎంలు వెంకటరమణ,సంజీవ్,స్త్రీనిధి ఆర్ఎం దురాప్రసాద్, ఏపీఎంలు, స్త్రీనిధి మేనేజర్లు పాల్గొన్నారు.

---

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను

# సద్వినియోగం చేసుకోవాలి



వాస్తవం : అడ్డగూడూరు

మండలంలోని లక్ష్మీదేవి కాల్వ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆగ్రామ సర్పంచ్ వల్లంభట్ల రమాదేవి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. మధ్య దళారుల ద్వారా నష్టపోకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కంబాల వీరయ్య, సీఈఓ వెంకటేశ్వర్లు,వార్డు సభ్యులు గంగరాజు,ముత్తిలింగం, అనిత,రేణుక,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రవీందర్ రావు,మాజీ పిఏసిఎస్ చైర్మన్ వెంకటేశ్వర్లు,మాజీ ఉపసర్పంచ్ గంగరాజు,పిచ్చయ్య,పుల్లయ్య,పిఏసిఎస్ సిబ్బంది శౌరమ్మ, నర్సయ్య, రవి, రైతులు పాల్గొన్నారు.

---

# కల్వచర్ల ప్రధాన ఉపాధ్యాయుడికి ఉద్యోగ విరమణ ఘన సన్మానం

**ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి**

వాస్తవం : రామగిరి




రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఈనెల ఆఖరిలో ఉద్యోగ విరమణ పొందుతున్న కల్వచర్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చీల చంద్రశేఖర్ రెడ్డిని ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు పుర ప్రముఖులు ఘనంగా సన్మానించారు.ముఖ్య అతిథిగా హాజరైన కల్వచర్ల గ్రామ సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని,విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరవలేనిదని,సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని అన్నారు.పదవీ విరమణ సన్మాన సభకు ముఖ్య అతిథిగా హాజరైన రేండ్ల శారదకుమారస్వామి చీల చంద్రశేఖర్ రెడ్డి ని శాలువాతో సన్మానించడం జరిగింది.విధి నిర్వహణలో భాగంగా కల్వచర్ల గ్రామంలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి విద్యార్థులు,గ్రామస్థుల మన్ననలు పొందారని కొనియాడారు.విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు అన్నారు.అంకితభావంతో పనిచేసిన చంద్రశేఖర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.పదవీ విరమణ అనంతరం శేష జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేయాలన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు సభ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల విద్యాధికారి ఏ.కొమురయ్య,పాఠశాల చైర్మన్ బొనగాని హారిక,కల్వచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ప్రధానోపాధ్యాయులు సరళ,నాగపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధాన చార్యులు సుకుమార్,విశ్రాంత ప్రధానచార్యులు తూమ్ శోభన్ రావు, పుర ప్రముకులు కొలిపాక సారయ్య,పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక మండల సభ సమావేశం

వాస్తవం : గంభీరావుపేట



గంభీరావుపేట మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్లోగురువారం రోజున 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' మండల సభను నిర్వహించాగా,మండల స్పెషల్ ఆఫీసర్ తేజ వత్ హనుమంతు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .సభ ప్రారంభంలో తెలంగాణ గీతాన్ని ఆలపించగా, అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంపిన సందేశాన్ని ఎంపీడీవో రాజేందర్ చదివి వినిపించారు. మండలంలో ప్రభుత్వ పథకాల అమలు తీరును ఎంపీడీవో రాజేందర్ వివరించారు.మండలంలోని 13, 385 మంది రైతులు రైతు భరోసా ద్వారా, 4,838 మంది రైతులు రుణమాఫీ ద్వారా లబ్ధి పొందారని తెలిపారు.సన్న బియ్యం పండించే 285 మంది రైతులకు బోనస్‌ను జమ చేసిందని అన్నారు 8,327 మంది మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళా శక్తి బ్యాంక్ లింకేజ్ ద్వారా 398 సంఘాలకు 36 కోట్ల 98 లక్షల రూపాయల రుణాలను అందించి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడిందని ,వడ్డీ లేని రుణాల కింద 2,893 మందికి 3 కోట్ల 32 లక్షల 70 వేల 728 రూపాయలను మంజూరు చేసిందని అన్నారు.నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు 445 ఇందిరమ్మ ఇళ్లను,గృహ జ్యోతి పథకం కింద 8,165 కుటుంబాలకు ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కల్పించింది. సామాజిక భద్రతలో భాగంగా చేయూత పెన్షన్ల ద్వారా 11,199 మంది లబ్ధిదారులకు లబ్ధి పొందారు.కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ పథకాల ద్వారా 285 మంది ఆడబిడ్డలు ఇది పొందాలని,కొత్తగా 1,852 మందికి రేషన్ కార్డులను మంజూరు చేయడంతో పాటు 15,841 మందికి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.వ్యవసాయ,ఉద్యానవన శాఖ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ,ఆరోగ్యశాఖ,సివిల్ సప్లై,ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించినారు.ఇక్కడ ఏఎంసీ చైర్పర్సన్ విజయ,తాసిల్దార్ మారుతీ రెడ్డి,ఎంఈఓ గంగారం, అగ్రికల్చర్ అధికారి సల్లావుద్దీన్,మండల వైద్యాధికారి అభినయ్,ఎస్సై అనిల్ కుమార్,పలు మండలాధికారులు,అన్ని గ్రామాల సర్పంచులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు

# మనమంతా కలిసి కట్టుగా పని చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ట్రాఫిక్ నియమాల పాటించడంతో ప్రమాదాల నివారణ**

**గోల్డెన్ అవర్ సహాయానికి ప్రోత్సాహకం**

వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి





గురువారం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎంబీ గార్డెన్స్ లో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాపాలన పేరిట పాలన కొనసాగుతుందని,ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,నూతన రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం, రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పింఛన్లు, గృహ జ్యోతి,500 రూపాయలకు గ్యాస్ సిలిండర్,ఇందిరా మహిళా శక్తి పేరిట వడ్డీ లేని రుణాలు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు .ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడానికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరుతో 99 రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజల నుండి సూచనలు స్వీకరించి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.మున్సిపల్ వార్డుల్లో ప్రజలకు ఉన్న సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని, ప్రభుత్వ పథకాల అమలులో లోపాలు ఉంటే వెంటనే యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్నాయని పేర్కొన్న కలెక్టర్, తీవ్రవాద దాడులు లేదా ఘోర రోగాల కంటే రోడ్డు ప్రమాదాల వల్ల మరణాలు ఎక్కువగా ఉండటం ఆందోళనకరమని అన్నారు. ప్రమాదాల నియంత్రణకు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం "ఏరైవ్-ఏలైవ్" కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నివారణ,ఓవర్ స్పీడింగ్ తగ్గించడం,హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించడం వంటి ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్‌లోపు బాధితులను ఆసుపత్రికి తరలిస్తే రహ వీర్ పథకం కింద రూ.25,000 ప్రోత్సాహకం అందిస్తామని, అలాగే బాధితులకు సమీప ప్రైవేటు ఆసుపత్రుల్లో రూ.1.5 లక్షల వరకు ఉచిత చికిత్స సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిపి రాంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలు పోతున్నా...

# కార్మికులను పట్టించుకోరా

**వనంపల్లి జైపాల్ రెడ్డి.**



వాస్తవం : రాజేంద్రనగర్.

విధినిర్వహణలో పారిశుద్ధ్య కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నా పట్టించుకోరా అని తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఏసురత్నం, రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జయపాల్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు. గురువారం కరెంట్ షాక్ కు గురై సనత్ నగర్ ఇఎస్ఐ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పారిశుద్ధ కార్మికుడు ఎం. రాజశేఖర్ (32) ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..శేర్లింగంపల్లిలో గత 11 సంవత్సరాలుగా రాజశేఖర్ పారిశుద్ధ్య కార్మికునిగా విధులు నిర్వహిస్తున్నాడని తెలిపారు. అయితే 12 తారీఖున ఫ్లెక్సీలు తొలగిస్తున్న క్రమంలో విద్యుత్ షాక్ కి గురయ్యాడు. ఎన్ఫోర్స్మెంట్ వెహికల్ మీద పనిచేసే సిబ్బంది చేసే పనిని పారిశుద్ధ్య కార్మికునితో చేయించడమేంటని అధికారులను ప్రశ్నించారు. ఫ్లెక్సీ తొలగిస్తున్న క్రమంలో 20 ఫీట్ల పైనుండి కింద పడటంతో కుడికాలు కూడా విరిగిందని చెప్పారు. ఇతనికి సంబంధంలేని పనిని పురమాయించిన ఆర్. ఎస్. పి. బాలరాజును సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుడు ప్రమాదానికి గురైతే ఇప్పటివరకు మున్సిపల్ అధికారులు స్పందించలేదని అన్నారు.

## సర్పంచిగా గౌరవ వేతనం తీసుకోను

# కొమ్ము సోమన్న





వాస్తవం : తిరుమలగిరి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా తిరుమలగిరి ఎంపీడీవో ఆఫీసులో మండల సర్పంచులకు అధికారులకు మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామసర్పంచ్ కొమ్ము సోమన్న మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ కలిసి తనను సర్పంచ్ గా ఎన్నుకొని గౌరవం ఇచ్చారని, ఇంతకంటే పెద్ద గౌరవం మరొకటి లేదన్నారు. తాను స్వచ్ఛందంగా గుండెపురి ప్రజలకు సేవ చేస్తానని, సర్పంచ్ గా తనకు ప్రభుత్వం తరపున లభించే గౌరవ వేతనం తీసుకోకుండా పని చేస్తానని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్యకు లిఖితపూర్వకంగా రాసి ఇచ్చారు. అందుకు పలువురు అధికారులు అభినందించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రమేష్ బాబు,డిపిఓ యాదయ్య, ఎమ్మార్వో హరిప్రసాద్,ఎంపీడీవో లాజరు,ఎస్సై వెంకట్ రెడ్డి,ఎంఈఓ శాంతయ్య, గుండెపురి పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి, ఇతర అధికారులు మండల సర్పంచులు,పలు గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు



# కంటి చూపు స్పష్టత,ప్రమాదాలకు నివారణ

**ఏసీపీ సదానందం, ఎస్ఐ లక్ష్మారెడ్డి**
**పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం**

వాస్తవం : హుస్నాబాద్


కంటి చూపు స్పష్టంగా కనిపించినట్లయితే ప్రమాదాల రేటును తగ్గించవచ్చని హుస్నాబాద్ ఏసిపి సదానందం, ఎస్సై లక్ష్మారెడ్డి లు అన్నారు. గురువారం ఏసీపీ కార్యాలయంలో భద్రకాళి ఆప్టికల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో ఇరువురు పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా చేపట్టిన ఈ శిబిరంలో వాహనదారులు, ఆటో డ్రైవర్లు కంటి పరీక్షలు చేయించుకున్నారు. అనుభవజ్ఞులైన నేత్ర వైద్య నిపుణులు అత్యాధునిక పరికరాలతో కంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం దృష్టిలోపం ఉన్న వారికి పోలీసు అధికారులు ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ



చేశారు. డ్రైవింగ్ చేసే సమయంలో కంటి చూపు స్పష్టంగా ఉంటే ప్రమాదాలను ఎలా నివారించవచ్చు పోలీసులు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడం, శారీరక ఫిట్ నెస్ తో పాటు కంటి చూపులు మెరుగుపరచడం ద్వారా ప్రమాదాల రేటును తగ్గించవచ్చు అనే ఇలాంటి కార్యక్రమాలను సామాజిక బాధ్యతలో భాగంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా బిల్లు గట్టెక్కేనా?

**అధికార ఎన్డీయే కూటమికి అనుకూలంగా లేని నంబర్లు**
**రాజ్యాంగ సవరణకు బిల్లుకు 2/3 వంతుల మద్దతు కావాలి**



**న్యూఢిల్లీ:** ఎన్నో ఏండ్ల ఎదురుచూపుల అనంతరం పార్లమెంట్ గడప తొక్కిన మహిళా బిల్లుకు ఆమోదంపై సర్వత్రా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టేందుకే ఓటింగ్‌ను కోరిన సభ్యులు ఇక దానిని ఆమోదించేందుకు అంత సునాయాసంగా అంగీకరిస్తారా అన్న అనుమానాలు వస్తున్నాయి. బిల్లును సొంతంగా గట్టెక్కించేందుకు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి సొంతంగా సభ్యుల బలం లేకపోవడమే ఇందుకు కారణంగా కనిపిస్తున్నది. రాజ్యాంగ సవరణ అవసరమయ్యే మహిళా బిల్లు ఆమోదం పొందాలంటే ఉభయ సభల్లో మూడింట రెండు వంతుల మంది సభ్యులు మద్దతు తెలపాలి. కానీ అధికార ఎన్డీయే కూటమికి ఉభయ సభల్లోనూ అంత బలం లేదు. లోక్‌సభలో ఎన్డీయే కూటమికి 293 మంది (54%) సభ్యుల మద్దతు ఉండగా, ప్రతిపక్ష కూటమిలో 233 మంది సభ్యులు ఉన్నారు. ఏడుగురు ఎంపీలు స్వతంత్రులు కాగా, మరో ఏడుగురు వైసీపీ, ఎంఐఎం, శిరోమణి అకాలీదళ్‌కు చెందినవారు ఉన్నారు. వీరు ఇంతవరకు బిల్లుకు మద్దతు తెలుపుతున్నట్టు బహిరంగంగా ప్రకటించలేదు. లోక్‌సభలో రాజ్యాంగ సవరణ బిల్లుతోపాటు మహిళా బిల్లు ఆమోదం పొందాలంటే 360 మంది ఎంపీలు మద్దతునివ్వాలి. లేదా సమాజ్‌వాదీ (37 మంది ఎంపీలు), తృణమూల్(28 మంది ఎంపీలు) లేదా డీఎంకే (22 మంది ఎంపీలు) వంటి ఏవైనా రెండు విపక్ష పార్టీలు ఓటింగ్‌లో పాల్గొనకుండా గైర్హాజరు కావాలి. అప్పుడే ఈ బిల్లులు ఆమోదం పొందే అవకాశం ఉంటుంది.

వారి ఓట్లు కీలకం..

ఒకవేళ ఈ బిల్లులు లోక్‌సభలో ఆమోదం పొందకపోతే.. వాటిని రాజ్యసభలో ప్రవేశపెట్టే అవకాశం ఉండదు. రాజ్యసభలో ఎన్డీయేకు అనుకూలంగా 141 మంది (58%) సభ్యులు ఉండగా, ప్రతిపక్షానికి 83 మంది ఎంపీల మద్దతు ఉన్నది. బీఆర్ఎస్, వైసీపీ, బీజేడీ, బీఎస్పీ, ఇండిపెండెంట్లు కలిపి 20 మంది ఉన్నారు. వీరి ఓట్లు బిల్లు ఆమోదానికి కీలకం కానుంది. ఎగువ సభలో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే అధికార కూటమికి 163 మంది సభ్యులు (మూడింట రెండు వంతుల మంది) కావాలి. రాజ్యసభలో బీజేపీకి 107 మంది ఎంపీలుండగా, కాంగ్రెస్‌కు 28, టీఎంసీ 13, ఆప్ 10, డీఎంకేకు 8 మంది సభ్యులున్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లులు ఆమోదం పొందేందుకు ఉభయ సభల్లో తమకు కావాల్సినంత సభ్యుల మద్దతు లేదని బీజేపీ నేతలు ప్రైవేట్‌గా అంగీకరిస్తున్నారు.

**మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం**

రాజ్యాంగ సవరణ కోసం ప్రవేశపెట్టే బిల్లులకు ఉభయ సభల్లో ప్రత్యేక మెజారిటీ అవసరం. సభలో సభ్యుల హాజరు సగానికి (50%)కు పైగా ఉండాలి. హాజరైన వారిలో మూడింట రెండు వంతుల మంది ఆ బిల్లుకు మద్దతు తెలపాలి. అప్పుడే ఆ బిల్లు ఆమోదం పొందుతుంది. ఒకవేళ లోక్‌సభలోని 540 మంది సభకు హాజరైతే.. వారిలో 360 మంది తప్పనిసరిగా బిల్లులకు మద్దతు తెలపాలి.

# ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం

శంకరపట్నం : వాస్తవం

శంకరపట్నం మండలం కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సమావేశం విజయవంతంగా నిర్వహించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా గ్రామ సభల ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులు పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.సమావేశంలో స్థానిక సమస్యలు,అభివృద్ధి పనులపై గ్రామ ప్రతినిధులతో చర్చించి, వాటి పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రజాపాలనలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, ప్రజల సూచనలు అభివృద్ధికి దోహదపడతాయని అధికారులు తెలిపారు.అలాగే రోడ్డు భద్రతపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తూ హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని చెప్పారు.రాబోయే పథకాలుగా అల్పాహార పథకం, కుటుంబ జీవిత బీమా, ఇంటర్మీడియట్





వరకు మధ్యాహ్న భోజనం విస్తరణ, వికలాంగ విద్యార్థులకు వాహనాల పంపిణీ, పంటల మార్పిడి, సేంద్రీయ వ్యవసాయం ప్రోత్సాహం వంటి అంశాలను వివరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి,తహసిల్దార్ సురేఖ,ఎంపీడీవో కృష్ణప్రసాద్,ఎంఈఓ లక్ష్మీనారాయణ,ఎస్సై శేఖర్ రెడ్డి, వైద్యాధికారి డా.శ్రవణ్ కుమార్,ఆశ వర్కర్లు,అంగన్వాడీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు,సర్పంచులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలి

**హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి**
**వాస్తవం : చిగురుమామిడి:**

అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించినపుడే జిల్లాలో చిగురుమామిడి మండలం అభివృద్ధిలో ముందుకు వెళుతుందని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి పేర్కొన్నారు.గురువారం చిగురుమామిడి మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలోని రైతు వేదికలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశాన్ని ఎంపిడిఓ విజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి హాజరైన జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి జగదీశ్వర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు.సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు చేసుకునే ప్రతి ఒకరికి పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా ఎంఈవో జయప్రద మాట్లాడుతూ మండలంలోని ముడిమాణిక్యం, రామంచ,ఇందుర్తి,చిన్న ముల్కనూరు, సుందరగిరి,లంబాడీపల్లె తదితర గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అవసరాల దృష్ట్యా మూత్రశాలలు, మధ్యాహ్న భోజన వంటగదులు,తాగునీటి ట్యాంకులు,పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణాలు వంటి మొదలగునవి పెండింగులో ఉన్నాయని,వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి గ్రామాల సర్పంచులు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు.ఉద్యాన శాఖ అధికారిని మాట్లాడుతూ రైతుల ఆదాయం పెంపొందించాలంటే ఉద్యాన పంటలను ప్రోత్సహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తుందని రైతులు అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణలో రాయితీలు అందిస్తుందని తెలిపారు.చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ తరపున అధికారిని మాట్లాడుతూ చిన్న పిల్లలకు ఆపద ఉందని సమాచారం అందిస్తే వెంటనే స్పందిస్తామన్నారు.0 నుండి 18 సంవత్సరాల పిల్లలకు ఆపదలు సంభవిస్తే టోల్ ఫ్రీ నంబర్ 1098కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు.మత్తు పదార్థాలకు పిల్లలు దూరం ఉండేలా నిరంతరం జిల్లాలలో టీం గమనిస్తూ పనిచేస్తుందన్నారు.పిల్లలకు కౌన్సిలింగ్ ఇస్తూ మంచి దారిలో తీసుకెళ్లే దారిలో టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం అందించాలని తెలిపారు. మండలంలో 1876 రేషన్ కార్డులు,మొదటి దశలో 341ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని నూతన పెన్షన్లు,కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ నిధు లు వివిధ దశల్లో 5 కోట్ల 59 లక్షలు మంజూరు అయ్యాయని రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపారు.సఖీ అవగాహన కేంద్రం ప్రతినిధి మాట్లాడుతూ జిల్లాలో సఖీ కేంద్రం ఉంటుందని తెలి పారు.సఖీ కేంద్రం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కొనసాగుతుందని తెలిపారు.2025 సంవత్సరంలో 24 కేసులు నమోదు అయ్యాయని తెలిపారు.మిషన్ భగీరథ నీటి పారుదల శాఖ అధి కారిని మాట్లాడుతూ మండలంలో మిషన్ భగీరథ పైపులైన్ సమస్యలు ఎక్కడ వచ్చినా పరిష్కరిస్తున్నామన్నారు.ఐసీడీఎస్ సూ పర్వైజర్ మాట్లాడుతూ మండలంలో 39 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు.2 కేంద్రాలలో అంగన్వాడీ టీచర్లు ఖాళీలు ఉన్నాయి తెలిపారు.జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ద్వారా 20 వేల రూపాయలు ఆర్థిక సాయం పథకం ద్వారా అందిస్తు న్నామన్నారు. అధికారులు స్పందించడం లేదు..ఈ సందర్భంగా సర్పంచులు పలు ప్రజా సమస్యలు లేవనెత్తుతూ అసహనంవ్యక్తం చేశారు.చిన్న ముల్కనూరు సర్పంచ్ సాంబారీ విజయ రెవెన్యూ అధికారుల తీరుపై మండిపడ్డారు.గ్రామంలోమహిళా సంఘం వివో భవనం నిర్మాణానికి రెవెన్యూ అధికారులు అడ్డుపడు తున్నారని తెలుపగా ఆర్ఐ నాగరాజు స్పందిస్తూ సమస్య కలెక్టర్ దృష్టికి తీసుకె



ళ్లామన్నారు.కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చిన వెంటనే వాటి నిర్మాణానికి ఆదేశాలిస్తారని తెలిపారు.లంబాడీపల్లె సర్పం చ్ సంపత్ రెడ్డి మాట్లాడుతూ పలు సమస్యలు లేవనెత్తారు.ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్నప్పటికీ గ్రామాల ప్రజలను అధికారులు కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారన్నారు.విద్యుత్ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల సమస్యలు పరిష్కరించే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు.లంబాడీపల్లెలో పది సంవత్సరాల నుండి అంగన్వాడీ టీచర్, ఆయాను కేటాయించ లేదన్నారు.
ముదిమాణిక్యం సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రోడ్డు భద్రత అలైవ్ అరైవ్ కార్యక్రమాన్ని పోలీసు శాఖ అధికారులు నిర్లక్ష్యంగా నిర్వహిస్తున్నారని తెలిపారు.మండలంలో పోలీసు అధికారులు రోడ్డు భద్రత,డ్రంక్ అండ్ డ్రైవ్,సెల్ ఫోన్ డ్రైవింగ్ మత్తు పదార్థాల నివారణపై యువతకు అవగాహన కల్పించడం లేదన్నారు.ఒగులాపూరు సర్పంచ్ మాట్లాడుతూ తమ గ్రామ రైతులు వ్యవసాయ భూము లు కోల్పోయారని తెలిపారు. రైతులకు వ్యవసాయ,రెవెన్యూ సమ స్యల పరిష్కారం చేయాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇక సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు కొండా పూర్ సర్పంచ్ మార్క రాజు కొత్తపల్లి- హుస్నాబాద్ నాలుగు వరుసల రహదారి నిర్మా ణ పనులలో వ్యవసాయ బావులు,పైపు లైన్లు కోల్పోతున్న రైతులకు పరిష్కారం చూపాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

# కూరెళ్ళ ఉదయ్‌కి దళిత రత్న అవార్డు



వాస్తవం : మోత్కూర్

మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా నిన్న రవీంద్రభారతిలో ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ గ్రేటర్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ కూరెళ్ళ ఉదయ్‌కి మహనీయుల జయంతి ఉత్సవాల రాష్ట్ర కమిటీ చేతుల మీదుగా దళిత రత్న అవార్డు ఇవ్వడం జరిగింది. తాను దళితులకు చేసిన సేవకు,కృషి పట్టుదలకు విద్యార్థుల సమస్యల కోసం చేసిన పోరాటాలకు,దళిత జాతి అభివృద్ధికై నిరంతరం పోరాడుతున్నందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం అవార్డు ఇవ్వడం జరిగింది .అతి చిన్న వయసులో "దళితరత్న అవార్డు" గ్రహీతగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం చాలా గొప్ప విజయం అని,ఇంకా దళిత జాతి కోసం,అణగారిన వర్గాల విద్యార్థుల కోసం,బలమైన పోరాటాలను చేయాలని.ఉత్సవాల చైర్మన్ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్,కో చైర్మన్ సుదర్శన్ బాబు వ్యవస్థాపక అధ్యక్షులు కూరెళ్ళ మహేష్ కుమార్ చెప్పుకొచ్చారు.నాకు ఈ అవార్డు రావడం నాకు చాలా గర్వంగా ఉంది.నా దళిత సమాజానికి ముఖ్యంగారాష్ట్ర కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.ఈ కార్యక్రమంలో ఉత్సవాల చైర్మన్ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ గారు మరియు కో చైర్మన్ సుదర్శన్ బాబు,దళిత వర్గాల పెద్దలు ఇటుక రాజు, మహా మేధావులు ఉద్యమకారులు పాల్గొనడం జరిగింది.

# ఎల్లారెడ్డిపేటలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నిర్వహణ



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలంలో ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సాబేరా బేగం గౌస్ పాల్గొని ప్రసంగించారు.కార్యక్రమం తెలం గాణ రాష్ట్ర గీతంతో ప్రారంభమైంది. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మక పథకాల గురించి వివరించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్,గృహజ్యోతి (200 యూనిట్ల వరకు ఉచి త విద్యుత్), సన్న రకం వరికి బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణలక్ష్మి/షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందుతున్నారని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒక వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలు సమర్థంగా అమలు అవుతున్నాయని పేర్కొ న్నారు. ఈ పథకాలను అందరూ వినియోగించుకోవాలని ఆమె ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మండల స్పె షల్ ఆఫీసర్ అఫ్జల్ బేగం, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లు పట్ల హర్షం

మహిళా నేత దోనేపూడి రమాదేవి

మియాపూర్ : వాస్తవం



చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడం మంచి పరిణామము అని మియాపూర్ డివిజన్‌కి చెందిన ప్రసాద్స్ ఫౌండేషన్ సంస్థ ప్రతినిధురాలు దోనేపూడి రమాదేవి తెలిపారు.ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించి, మహిళలు గౌరవంగా జీవించేలా చేసిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు,అలాగే ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి మహిళాభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని, మహాలక్ష్మి స్కీమ్, ఆరోగ్య లక్ష్మి స్కీమ్,ఉమెన్ ఎంటర్ప్రిన్యూర్ షిప్, మహాలక్ష్మి ఫైనాన్సియల్ అసిస్టెన్స్,ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన,షీ టీమ్స్,బాలామృతం, మెటర్నిటీ బెనిఫిట్ స్కీమ్,చీఫ్ మినిస్టర్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్,ఉమెన్ ఎంటర్ప్రెన్యూర్ సపోర్ట్ స్కీమ్, లాంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని ఆమె తెలిపారు. అలాగే చట్ట సభల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించడం వలన మరింత అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని దోనేపూడి రమాదేవి తెలిపారు. రాబోయే మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా మహిళలకు ప్రాధాన్యత ఉంటుందని ఆమె తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నుంచి భారత పార్లమెంట్ వరకు అన్ని పార్టీలలో అలాగే అన్ని రంగాలలో మహిళల ప్రతిభ మనం చూస్తున్నామని ఆమె అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు అన్ని పార్టీల మద్దతు తప్పక ఉంటుందని ఆమెఅన్నారు.పహల్గామ్ తీవ్ర దాడులకు వ్యతిరేకంగా ఆపరేషన్ సింధూర్ లో ఇండియన్ ఆర్మీ కలనల్ సోఫియా ఖ్యురేషి, ఇండియన్ ఎయిర్ఫోర్స్ వింగ్ కమాండర్ వ్యోమిక సింగ్ లాంటి మహిళా ఆఫీసర్స్ పోరాట పటిమ, ధైర్య సాహసాలు చూసేము. అవకాశం వస్తే మహిళలు కూడా బ్రహ్మాండం గా వారి వారి రంగాలలో రాణిస్తారు అని దోనేపూడి రమాదేవి తెలిపారు.దేశం లోని అన్ని రాజ కీయ పార్టీలు మహిళా బిల్లు కి మ ద్దతు తెలపాలని ఆమెఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి

మార్కెట్ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి




వాస్తవం : అందోల్

అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అమలు అయ్యేలా చూడాలని జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ మోహన్ రెడ్డి అన్నారు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అందోల్ మండలంలోని సంగుపేట రైతు వేదికలో మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు.ఇందులో ఆయన మాట్లాడుతూ అర్హులకు ఏ ఇబ్బంది లేకుండా పథకాలు అమలు అయ్యేలా చూడాలని తెలిపారు. ముఖ్యంగా రైతులకు క్షేత్రస్థాయిలో అన్ని విధాలా ఆదుకోవాలని తెలిపారు. అలాగే పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి పథకాలను ప్రత్యేక అధికారి రమాదేవి ఎంపీడీవో రాజేష్ కుమార్‌లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఆయా శాఖల అధికారులు హాజరయ్యారు.

## మంథనిలో

# రోడ్డు భద్రత పై అవగాహన

మంథని ఎస్ఐ డేగ రమేష్



వాస్తవం : మంథని

అరైవ్..అలైవ్ అనే థీమ్‌తో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ప్రధాన ఉద్దేశ్యమని మంథని ఎస్ఐ డేగ రమేష్ తెలిపారు.బుధవారం మంథని మండల కేంద్రంలోని ఎస్ఐ డేగ రమేష్ ఆధ్వర్యంలో ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్లకు,ఆటో డ్రైవర్లకు, ప్రజలకు మంథని జూనియర్ కాలేజ్ మైదానంలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ డేగ రమేష్ మాట్లాడుతూ....ప్రతి వ్యక్తి క్షేమంగా ఇంటికి చేరాలని,అతివేగం,మద్యం సేవించి వాహనం నడపడం,హెల్మెట్ లేకుండా,సీట్‌బెల్ట్ ధరించకుండా,మొబైల్ ఫోన్ మాట్లడుతూ ఇట్టి కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని,వీటి నివారణకు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించవలనని,వేగ పరిమితులను గమనిస్తూ,ట్రాఫిక్ నియమాలు పాటించడం వల్ల ప్రాణాలను కాపాడుకోవచ్చని,అరైవే అలైవ్ అనేది కేవలం నినాదం మాత్రమే కాదని,అది ఒక జీవన విధానం అని.మన చిన్న నిర్లక్ష్యం ఎదుటి వారి కుటుంబాలకు అపారమైన నష్టం కలిగిస్తియని మంథని ఎస్ఐ డేగ రమేష్ మంథని లోని ప్రైవేట్ వాహన దారులకు అవగాహన కల్పించారు.




# పకడ్బందీగా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక అమలు

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
### ఇల్లంతకుంటలో మండల సభ
### అంగన్ వాడీలకు ఆక్వా గార్డ్ యంత్రాల పంపిణీ
### దివ్యాంగుడికి వీల్ చైర్ అందజేత



వాస్తవం : ఇల్లంతకుంట

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేస్తున్నామని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలోని అన్ని మండల కేంద్రాలు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో నిర్వహించారు. ఇల్లంతకుంట మండల కేంద్రం లో గురువారం మండల సభ నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. అరైవ్.. అలైవ్ కింద ప్రతిజ్ఞ చేశారు. రోడ్డు భద్రత నియమాలు వివరించారు. పలు అంగన్ వాడీ కేంద్రాలకు ఆక్వాగార్డ్ నీటి శుద్ధి యంత్రాలు పంపిణీ చేశారు. దివ్యాంగుడికి వీల్ చైర్ అందజేశారు. రైతు భరోసా లబ్ధిదారులు మొత్తం 17,883 మందికి, రైతు రుణ మాఫీ 5,745 మందికి, మొత్తం 593 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 185 మంది ఇండ్లు పూర్తి అయ్యాయని, 408 ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయని ఎంపీడీఓ శశికళ తెలిపారు. మహాలక్ష్మి కింద 8,985 మందికి రూ.500కే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 9,572 కుటుంబాలకు అందుతుందని, 77 మందికి సన్నరకం వరి బోనస్ అందిందని వివరించారు. చేయూత పెన్షన్స్ 7,915 మందికి అందుతుందని, మండలంలో నూతనంగా 1,974 మందికి తెల్లరేషన్ కార్డులు పొందారని తెలిపారు. 771 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పంపిణీ చేశామని వెల్లడించారు. ఇందిరమ్మ మహిళా శక్తి కింద 508 మందికి బ్యాంక్ లింకేజీ రుణాలు, ఇందిరమ్మ చీరలు 11,756 మందికి చీరలు పంపిణీ చేశామని ఎంపీడీఓ శశికళ వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లా మొత్తంలో నూతన రేషన్ కార్డులు 23,131 మంజూరు చేశామని, రూ. 500లకే ఇప్పటి దాకా 3,91,247 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామని వెల్లడించారు. జిల్లాలో ఇప్పటిదాకా 1,648 ఇండ్లు పూర్తి అయ్యాయని, రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయిన జాబితాలో జిల్లా మొదటి స్థానంలో ఉందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అలాగే 1,25, 855 మందికి రైతు భరోసా అందిందని, 46,492 మందికి రుణమాఫీ అయిందని వెల్లడించారు. వ్యవసాయ,ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్, పురుగు మందులు పిచికారి చేసే డ్రోన్,నానో యూరియా విశేషాలు వెల్లడిస్తూ..స్త్రీ శిశు సంక్షేమ శాఖ పోషక పదార్థాలతో ఉపయోగాలు తెలియజేస్తూ..మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వస్త్రాలు, ఆహార పదార్థాల స్టాళ్లను పరిశీలించి.. పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో వినోద్ కుమార్,మండల ప్రత్యేక అధికారి,జిల్లా సహకార అధికారి రామకృష్ణ,తహసిల్దార్ సురేష్, ఎంపీడీఓ శశికళ,"ర్పంచ్ మామిడి రాజు,తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో బడిబాట



వాస్తవం : వేములవాడ

వేములవాడ పట్టణంలోని పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గురువారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.పీఎం శ్రీ స్పెషల్ ఎన్రోల్మెంట్ ఇంప్రూవ్ మెంట్ డ్రైవ్ 2026బి27 లో భాగంగా పీఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ గర్ల్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బి బనాజీ, ఉపాధ్యాయులు విద్యార్థుల సంఖ్య పెంచడం కోసం డోర్ టు డోర్ సర్వే చేసి వచ్చే విద్యా సంవత్సరం లో పాఠశాల లో చేర్పించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి బన్నాజి మాట్లాడుతూ...పిఎం శ్రీ.పాఠశాలలో అనేక ప్రత్యేక వసతులు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మా పాఠశాల లో డిజిటల్ తరగతులు, రోబోటిక్స్, వృత్తి విద్య,కంప్యూటర్ లాబ్, అటల్ లాబ్, డైలీ న్యూస్ పేపర్, కరెంట్ అఫైర్స్, కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు, యోగా, సెల్ఫ్ డిఫెన్స్ కరాటే, సైన్స్ ఫెయిర్,మ్యాథ్స్ ఫెయిర్, విజ్ఞాన, విహార యాత్ర లాంటి విన్నూత్న కార్యక్రమాలు ఉంటాయని, విద్యార్థులకు మిడ్ డే మీల్స్,రాగి జావా లాంటి పోషకాహారం ఉంటుందని.తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి కృష్ణ,ఎం హరికృష్ణ,టి మాధవి,కె రాధిక,టి సరిత,ఏ సరళ,పి సత్య నారాయణ,పి రవీందర్ రావు,సీహెచ్ అరుంధతి,ఎన్ స్వాతి,టి బాబురాజ్,కె సుచరిత,ఏ సునీత,తదితరులు పాల్గొన్నారు.

## ఆగిపోయిన చేనేత కార్మికులకు రుణమాఫీ అమలు చేయాలి

వనం శాంతి కుమార్ తెలంగాణ
చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు



వాస్తవం : మోత్కూర్

తెలంగాణ రాష్ట్రంలోని చేనేత కార్మికులకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వేలాది మంది చేనేత కార్మికులకు రుణమాఫీ నేటికీ అమలు అయినది కొంతమంది చేనేత కార్మికులకు సాంకేతిక కారణాల వలన రుణాలు మాఫీ కానీ చేనేత కార్మికులు చేనేత మగ్గాలపై వివిధ బ్యాంకుల నుండి రుణాలు తీసుకున్నప్పటికీ వారు తీసుకున్న ఫైల్ దొరకలేదని బ్యాంకు వారు చేనేత మగ్గాలపై రుణాలు తీసుకున్నారని ధ్రువీకరణ చేసిన అధికారులు అంగీకరించకపోవడంతో వారి కి ఈ రుణమాఫీ అమలు జరగడం లేదు యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కూర్లో సుమారుగా 14 మంది చేనేత కార్మికులకు ఎల్బీనగర్ చింతల్ కుంటకు చెందిన పదిమంది కి మనసురాబాద్ కు చెందిన పదిమంది చేనేత కార్మికులకు రుణమాఫీ అమలు జరగలేదని చేనేత కార్మికులకు చేనేత మగ్గాలపై రుణాలు తీసుకున్నట్లు ఫైల్ దొరకనట్లయితే మగ్గాల పైనే తీసుకున్నట్లు ఇచ్చే బ్యాంకుల ధ్రువీకరణ తో చేనేత కార్మికులకు రుణమాఫీ వర్తింపచేయాలని టెండర్ రద్దు చేసి టెస్కో నుండి వస్త్రాలు ఖరీదు చేయాలి సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ రుణం మాఫీ చేయాలని నేతన్న భీమా పథకంలో తృప్తు పథకంతో సంబంధం లేకుండా జియో ట్యాగ్ నెంబర్ ఉంటే ఐదు లక్షల ఇవ్వాలని చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజ రామయ్యర్కు గురువారం రోజున హైదరాబాద్ లో చేనేత కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు చెరుపల్లి సీతారాములు తో కలిసి వినతి పత్రం అందజేసినారు.

## మండలంలో జోరుగా రేషన్ బియ్యం దందా

అక్రమ దందాపై అధికారుల నిఘా ఏది



వాస్తవం : మాడుగుల

మాడుగుల మండలం లోని గ్రామాలలో రేషన్ బియ్యం దందా జోరుగా సాగుతుంది ప్రభుత్వాలు మూడు నెలలు రేషన్ ఒకటేసారి కి ఇవ్వడంతో రేషన్ బియ్యం దందా విచ్చలవిడిగా జరుగుతుంది మండలం లోని నర్సంపల్లి గ్రామ శివారులో రోడ్ పక్కన ఒక వ్యక్తి నిలబడి ఉండి పోలీసు వాహనము చూసి అనుమానాస్పదముగా ఉండగా పోలీసు వారు పెట్రో మొబైల్ను అతని పక్కగా ఆపి చూడగా అతనికి పక్కన కొద్ది దూరములో కొన్ని మూటలు కనిపించినవి. పోలీసు వారిని చూసి అతను అట్టి మూటలు వదిలిపెట్టి పారిపోయినాడు. వాళ్ళు కిందికి దిగి మూటలు చూడగా అవి ప్రభుత్వము సరఫరా చేయుచున్న పిడిఎస్ బియ్యము గా గుర్తించినారు. వెంటనే అక్కడే ఉన్న చుట్టుపక్కల ఉన్న వ్యక్తులను అట్టి బియ్యము వదిలిపెట్టి పారిపోయారు తదుపరి ఇద్దరు పంచుల సమక్షములో అట్టి బియ్యమును సీజ్ చేసి పోలీసు స్టేషన్ కు తరలించడం అయినది. కావున ప్రభుత్వము సరఫరా చేయుచున్న పిడిఎస్ బియ్యమును అక్రమముగా నిల్వ చేసి, తన స్వంత లాభానికి అమ్ముకుంటున్న నేనావత్ శంకర్ పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నాము. ఇట్టి బియ్యము ప్రభుత్వము సరఫరా చేయు సంచులలో వుండడంతో అట్టి బస్తాలపై విచారణ చేసి అట్టి రేషన్ షాప్ పై తగు చర్యలు తీసుకోవలసిందిగా జిల్లా సివిల్ సప్లై అధికారికి లేఖ రాసి విచారణ చేపడుతున్నామని మాడుగుల సిఐ వేణుగోపాల్ రావు తెలిపారు.

# హెల్మెట్ లేదా అయితే పెట్రోల్ బంద్

**మందమర్రిలో.. నో హెల్మెట్ – నో పెట్రోల్ కార్యక్రమం షురూ.. పట్టణ సిఐ పి. రమేష్**

**వాస్తవం : మందమర్రి**

మంచిర్యాల జిల్లా మందమర్రి, పట్టణంలో గురువారం రహదారి భద్రతపై అవగాహన కలిగించి, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టాన్ని నివారించడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'అరైవ్– అలైవ్' ( కార్యక్రమంలో భాగంగా ..మందమర్రి పోలీస్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. మందమర్రి పోలీస్ స్టేషన్,ఎంఆర్ఓ కార్యాలయం,మున్సిపల్ కార్యాలయం కాకుండా.. ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని హెచ్చరించారు. మందమర్రి పట్టణ పరిసరాల్లో నిర్వహిస్తున్న పెట్రోలు బంకు లలో ఇకపై 'నో హెల్మెట్ – నో ఎంట్రీ' నిబంధనను కఠినంగా అమలు చేయనున్నట్లు సీఐ పి.రమేష్ స్పష్టం చేశారు.అవగాహన ర్యాలీ,సమీక్ష కార్యక్రమంగురువారం మందమర్రి పోలీస్ స్టేషన్ ఆవరణలో సిబ్బందితో కలిసి ఆయన హెల్మెట్ ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించడం వల్ల, ప్రమాద సమయంలో తలకు గాయాలు కాకుండా ప్రాణాలు కాపాడుకోవచ్చని సూచించారు.ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రావాలని,హెల్మెట్ లేనిపక్షంలో లోపలికి అనుమతించబోమని బోర్డులను ఏర్పాటు చేశారు. ప్రజలకు అవగాహన కల్పించే ముందు పోలీసు సిబ్బంది అందరూ విధిగా హెల్మెట్ ధరించి ఆదర్శంగా నిలవాలని ఆదేశించారు. అరైవ్ –అలైవ్ లక్ష్యం: 'సురక్షిత ప్రయాణం – సుఖమయ జీవితం' అనే నినాదంతో ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించేలా చైతన్యపరచడమే ఈ ప్రచార ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్సై. నరేష్ తో పాటు పోలీస్ సిబ్బంది,స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.పోలీసులు హెల్మెట్లు ధరించి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించడం స్థానికుల దృష్టిని ఆకర్షించింది.




# రోడ్డు భద్రత పై అవగాహన

**వాస్తవం : సిరిసిల్ల**

ప్రజా పాలన– ప్రగతి పరిపాలన కార్యక్రమంలో భాగంగా అరైవ్ ...అలైవ్ ప్రోగ్రాం లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణంలోని కలెక్టరేట్ చౌరస్తాలో గురువారం సీట్ బెల్ట్ పై జిల్లా రవాణా శాఖ సిబ్బంది అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జిల్లా పోలీస్ ట్రాఫిక్ అధికారులు ట్రాఫిక్ సిఐ పాల్గొన్నారు. మోటారు వాహన తనిఖీ అధికారి కె లక్ష్మణ్, పోలీస్ సిబ్బంది మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సీట్ బెల్ట్ వేసుకొని వాహనాన్ని నడపాలని, లేనిచో ప్రమాదాలు జరిగినప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం వలన ఎయిర్ బ్యాగ్స్ ఓపెన్ కావని, తద్వారా ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని తెలిపారు అదేవిధంగా డ్రైవర్ తో పాటు ఇతర సీటులో కూర్చున్న ప్రయాణికులు కూడా తూచా తప్పకుండా సీట్ బెల్ట్ ను ధరించాలని ఎట్టి పరిస్తుతుల్లో మద్యం తాగి వాహనమ్



నడపవద్దని తెలియజేశారు.అదేవిధంగా సిరిసిల్ల పట్టణ పోలీస్ సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని ఉత్తమ పౌరులుగా ఉండాలని తెలియజేశారు.వాహనదారులు అందరితో రహదారి భద్రత ప్రతిజ్ఞను రవాణా శాఖ చేయించారు. సీటు బెల్టు ధరించిన వాహనదారులకు ఔత్సాహికంగా వినూత్న పద్ధతిలో మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల సహాయక మోటారు వాహనాల తనిఖీ అధికారి పృద్విరాజ్ వర్మా,పోలీస్, ట్రాఫిక్ పోలీసు,సిబ్బంది,వాహనదారులు పాల్గొన్నారు

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**మద్యం సేవించి వాహనాలను నడపొద్దు**
**వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి**
**రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన అవసరం**
**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం**
**బాన్సువాడ ఆర్టీఏ కార్యాలయంలో కంటి వైద్య శిబిరం**

**వాస్తవం : కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

బాన్సువాడ పట్టణంలోని ఆర్టిఏ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లకు కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిహెచ్ఎస్ ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ విజయ్ భాస్కర్, డిప్యూటీ డిఎంహెచ్ఓ విద్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంవిఐ (మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్) శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన అవసరమని ప్రతి ప్రయాణం సురక్షితంగా కొనసాగాలన్నారు. ఎంత త్వరగా గమ్యస్థానం చేరామో అనేది ముఖ్యం కాదని, ఎంత సురక్షితంగా చేరుకున్నామో ముఖ్యమన్నారు.అనంతరం సూపరిండెంట్ విజయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఆరోగ్యం చక్కగా ఉండేలా చూసుకోవాలని ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధ్యమన్నారు.




ప్రతి ఒక్కరికి కండ్లు ఎంతో ముఖ్యమన్నారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని మద్యం సేవించి వాహనాలు ఎట్టి పరిస్థితుల్లోనూ నడపద్దని మొబైల్ వినియోగం తగ్గించాలన్నారు. మన బైక్ లను కార్లను సర్వీసింగ్ ఎలాగా చేస్తామో మన శరీరానికి కూడా సంవత్సరానికి ఒకసారి సర్వీసింగ్ చేసుకోవాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, ఇమ్మ్యునైజేషన్ అధికారి, డాక్టర్ రోహిత్, సహాయక మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, ఏఎం విఐలు మధుకర్, కృష్ణ తేజ, కానిస్టేబుల్ అనిల్, సిబ్బంది ఆటో డ్రైవర్లు, పాల్గొన్నారు.

## సీఎం పర్యటనకు
# పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**కలెక్టర్ రాహుల్ శర్మ**



**వాస్తవం : కాటారం**

కాటారం: ఈనెల 20న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్‌తో కలిసి సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు.మేడిగడ్డ, కాళేశ్వరం దర్శనం అనంతరం కాటారం మండలం నస్తూరుపల్లిలో రైతు భరోసా రెండో విడత నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం పాల్గొంటారని తెలిపారు.బహిరంగ సభకు వచ్చే ప్రజలకు తాగునీరు,మజ్జిగ ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు.నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాలని, హెలిప్యాడ్,రోడ్లు,బారికేడ్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అత్యవసర వైద్య సేవలు,అంబులెన్సులు,అగ్నిమాపక వాహనాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు.ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, అన్ని శాఖలు విధులపై నివేదికలు ఇవ్వాలని తెలిపారు. 19, 20 తేదీలలో ఇసుక లారీలను నిలిపివేయాలని సూచించారు.ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్,విజయలక్ష్మి, ఆర్డీవో హరికృష్ణ, డీఎస్పీ సూర్యనారాయణ పాల్గొన్నారు.

